


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం





సంపుటి - 04 సంచిక - 245 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 3 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

### 800 చెరువులను కబ్జా చేసిన

# భారాసా నేతలు

### - మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ అక్షర విజేత,**
భారాస అధినేత కేసీఆర్ ఎక్కడున్నారో కేటీఆర్ చెప్పాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారాస, ఆ పార్టీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 800 చెరువులను కబ్జా చేశారు. కబ్జా చేశారు కాబట్టే ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. రాహుల్ గాంధీకి.. హైడ్రాకు ఏంటి సంబంధం? ఇంకా డీపీఆర్ రూపొందించలేదు. అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుంది? మూసీ ప్రక్షాళన చేసి ఆదుకుంటామని గతంలో కేసీఆరే అన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలనే హైడ్రా కూల్చుతోంది. హైడ్రా, కూల్చివేతలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్‌లో చెరువులకు పూర్వ వైభవం తీసుకొస్తాం అని వెల్లడించారు.

### గాంధీ, శాస్త్రిలకు

# సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్ అక్షర విజేత,**
జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

### యువతి అదృశ్యం కేసుపై

# హైకోర్టు ఆగ్రహం

### - పోలీసుల తీరుపై ఆగ్రహించిన హైకోర్టు



**హైదరాబాద్ అక్షర విజేత,**
నగర పోలీసులపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. యువతి మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారం చేసిన అధికారులకు చురకలు అంటించింది. కేసు విషయంలో సీనియర్ అధికారిని నియమించాలంటూ చెప్పినా సరే నిర్లక్ష్యం వహించడంపై మండిపడింది. కుమార్తె కోసం తండ్రి పడుతున్న ఆవేదన కనిపించడం లేదా అంటూ పోలీసులను ప్రశ్నించింది. వెంటనే కేసు పరిష్కారానికి సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలంటూ మరోసారి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ ప్రాంతానికి చెందిన దిలీప్ ధారకు దీపికా ధార అనే 19సంవత్సరాల కుమార్తె ఉంది. ఆమె బషీర్‌బాగ్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 29న అర్ధరాత్రి నుంచి కుమార్తె దీపికా ధార కనిపించకపోవడంపై అతను మీర్ చౌక్ పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురిని నాందెడ్ జిల్లా మహారాష్ట్రకు చెందిన షేక్ రెహానా పాషా అనే వ్యక్తి ఎత్తుకెళ్లాడంటూ ఫిర్యాదు చేశారు. షేక్ పాషా యువతికి మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడంటూ ఆయన ఫిర్యాదులో తెలిపారు. అలాగే తన కుమార్తె అతని ఖాతాకు తన ఫోన్ నుంచి రూ.12వేలు పంపిందని, బీరువాలో దాచిన రూ.25వేలు కూడా తీసుకెళ్లిందని పేర్కొన్నారు. వెళ్లే సమయంలో ఇంటి మెయిన్ డోర్‌కు సైతం తాళం వేసిందని తెలిపారు. ఉదయం లేచి తాము ఎంత వెతికినా ఆమె ఆచూక

2

### రాష్ట్రంలో చేనేత రంగానికీ

# తిరిగి పూర్వ వైభవం

### - చేనేత ప్రదర్శనలో

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్ అక్షర విజేత,**
తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగానికీ తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కమ్మ సంఘంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మంత్రి తుమ్మల బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ జయంతి రోజు చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో విదేశీ వస్తు బహిష్కరణ సందర్భంగా దేశ ప్రజల గౌరవాన్ని కాపాడింది చేనేత వృత్తిదారులేనని గుర్తు చేసుకున్నారు. ఆధునిక యంత్రాల ప్రవేశంతో తీవ్రతలు ఎదుర్కొంటున్న పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న చర్యలతో తోడు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### పోస్టులు పెట్టిన వారిని వదిలి పెట్టం

### మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం




**హైదరాబాద్ అక్షర విజేత,**
సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఒక ఆడబిడ్డను అవమానించేలా పోస్టులు పెట్టడం తగదని హెచ్చరించారు. దుబ్బాక, సిద్దిపేట, సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. సంగారెడ్డి గంజి మైదాన్‌లో గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్వచ్ఛభారత్‌లో బాగంగా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. హైడ్రా గురించి ఎవరిష్టం వచ్చినట్టు వారు అవగాహన లేకుండా మాట్లాడాతున్నారని, దీనిపై సీఎం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హైడ్రాపై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస చేసినవన్నీ మర్చిపోయి, మా మీద నుంచి బుల్డోజర్లు వెళ్లాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు ఎక్కడ జరిగినా.. బుల్డోజర్లు వస్తాయని, బుల్డోజరు తప్పు చేసిన వారి మీద నుంచి తప్పకుండా వెళ్తుందని వ్యాఖ్యానించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

హైదరాబాద్ అక్షర విజేత,
లభించలేదని పోలీసులకు వివరించారు. ఫిర్యాదు స్వీకరించిన మీర్ చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తామని చెప్పి దిలీప్ ధారను ఇంటికి పంపించారు. అయితే బాధితుడు దిలీప్ ధార తన కుమార్తె కోసం రోజుల తరబడి స్టేషన్ చుట్టూ తిరిగాడు. ఎన్ని రోజులైనా వారి నుంచి ఎటువంటి సమాచారం లేదు. పైగా పోలీసుల నుంచి నిర్లక్ష్యపు సమాధానాలు వచ్చాయి. దీంతో విసిగిపోయిన బాధితుడు తన కుమార్తె దీపికా ఆచూకీ తెలిపేలా పోలీసులను ఆదేశించాలంటూ హెబియస్ కార్పస్ రిట్‌తో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన ధర్మాసనం కేసు పరిష్కారానికి ఓ ప్రత్యేక సీనియర్ అధికారిని నియమించాలని నగర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.అయితే హైకోర్టు ఆదేశించినప్పటికీ పోలీసులు అధికారిని నియమించలేదు. దీనిపై బాధితుడు మళ్లీ పోలీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇదే విషయాన్ని తెలుపుతూ దిలీప్ మళ్లీ హైకోర్టు మెట్లు ఎక్కారు. దీనిపై విచారణ చేసిన ధర్మాసనం పోలీస్ ఉన్నతాధికారులపై సీరియస్ అయ్యింది. కోర్టు చెప్పినా వినరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సరికాదంటూ హెచ్చరించింది. వెంటనే సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలని ఆదేశించింది.

## ప్రాచీన దేవాలయాలను దర్శనం చేసుకున్న బోర్ర హనుమాన్ యూత్ సభ్యులు





అక్షర విజేత, మోర్తాడ్ :
భీంగల్ పట్టణం బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విహార యాత్రలకు వారం రోజుల తీర్థయాత్ర వెళ్లడం జరిగింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని, ఓంకారేశ్వర జ్యోతిర్లింగం, శ్రీమహకళేశ్వర జ్యోతిర్లింగం .ఉజ్జయిని మహంకాళి, శ్రీ మహా గణపతి టెంపుల్ దర్శనాలు చేసుకోవడం జరిగింది. తదనంతరం ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకుని, అగ్రలోని తాజ్ మహల్ చూసి అక్కడి నుండి నేరుగా కాశీ విశ్వనాథ దేవాలయం, వారణాసి దుర్గా టెంపుల్, వారణాసి భారత మాత ఆలయం, వారణాసి అలంగీర్ మసీదు, వారణాసి దశాశ్వమేధ ఘాట్, వారణాసి మణికర్ణికా ఘాట్, వారణాసి అస్సీ ఘాట్, వారణాసి మన్మందిర్ ఘాట్, వారణాసి జ్ఞాన్ వాపి వెల్, వారణాసి రాంనగర్ కోట, వారణాసి సంకట్ మోచన్ హనుమాన్ దేవాలయం, వారణాసి తులసి మానస దేవాలయం, వారణాసి టిబెటన్ దేవాలయం, వారణాసి నేపాలీ దేవాలయం, వారణాసి బతుక్ భైరవ్ మందిర్, వారణాసి మధ్యప్రదేశ్ లోని ఖజురహో చతుర్భుజ దేవాలయం,ధూళదేవ్ దేవాలయం,కందిరియా మహదేవ్, లక్ష్మణ దేవాలయం, చిత్రగుప్తదేవాలయంలను సందర్శించారు. ఈ తీర్థయాత్రలో బోధిరే నరసయ్య, బోధిరే స్వామి, తిరుపతి, నీలం రవి, సుమన్, సురేష్, నరేష్, ప్రవీణ్,పురస్తూలింబాద్రి, గంగాధర్, నరసయ్య, నరేష్,ప్రదీప్,తుక్కారం, లింబాద్రి, విశాల్, చింటూ, వంశీ, నవీన్,హరీష్, సుఖేష్, వివేక్, ప్రదీప్, రాము, కిరణ్, అజయ్, అరుణ్, సతీష్, బన్నీ, అభిషేక్, జితేందర్, శివ, అనంత్, రాజు, రవి, రాహుల్, రాజేష్, మోహన్ పాల్గొన్నారు.

## డిఎస్సిలో మొదటి ర్యాంకులు సాధించిన భీంగల్ మైనారిటీ గురుకుల టీచర్ వాజిద్ ఖాన్



అక్షర విజేత, మోర్తాడ్ :
మైనార్టీ గురుకుల పాఠశాలలో టీ.జి.టీ మాథ్స్ ఉపాధ్యాయుని గా ఉద్యోగం చేస్తున్న 'వాజిద్ ఖాన్ జగిత్యాల జిల్లాలోనే ఏకంగా భౌతిక శాస్త్రం, మాథెమాటిక్స్ లో స్కూల్ అసిస్టెంట్ గా మొదటి స్థానాన్ని సాధించి, ఉత్తమ ప్రగతిని సాధించారు. రెండు సబ్జెక్టుల్లో జిల్లాలోనే మొదటి ర్యాంక్ సాధించినందుకుగాను ప్రిన్సిపాల్ ఇ.వి. సాయిచైతన్య, ఉపాధ్యాయుల బృందం సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. పాఠశాలకు అందించిన సేవలు ఆచరణీయం, అతని విజయం పట్ల స్టాఫ్ అందరు హర్షం వ్యక్తం చేశారు.

# యువతి అదృశ్యం కేసుపై హైకోర్టు ఆగ్రహం

## పోలీసుల తీరుపై ఆగ్రహించిన హైకోర్టు

హైదరాబాద్ అక్షర విజేత,
నగర పోలీసులపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. యువతి మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారం చేసిన అధికారులకు చురకలు అంటించింది. కేసు విషయంలో సీనియర్ అధికారిని నియమించాలంటూ చెప్పినా సరే నిర్లక్ష్యం వహించడంపై మండిపడింది. కుమార్తె కోసం తండ్రి పడుతున్న ఆవేదన కనిపించడం లేదా అంటూ పోలీసులను ప్రశ్నించింది. వెంటనే కేసు పరిష్కారానికి సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలంటూ మరోసారి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ ప్రాంతానికి చెందిన దిలీప్ ధారకు దీపికా ధార అనే 19సంవత్సరాల కుమార్తె ఉంది. ఆమె బషీర్‌బాగ్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 29న అర్ధరాత్రి నుంచి కుమార్తె దీపికా ధార కనిపించకపోవడంపై అతను మీర్ చౌక్ పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురిని నాందెడ్ జిల్లా మహారాష్ట్రకు చెందిన షేక్ రెహానా పాషా అనే వ్యక్తి ఎత్తుకెళ్లాడంటూ ఫిర్యాదు చేశారు. షేక్ పాషా యువతికి మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడంటూ ఆయన ఫిర్యాదులో తెలిపారు. అలాగే తన కుమార్తె అతని ఖాతాకు తన ఫోన్ నుంచి రూ.12వేలు పంపిందని, బీరువాలో దాచిన రూ.25వేలు కూడా తీసుకెళ్లిందని పేర్కొన్నారు. వెళ్లే సమయంలో ఇంటి మెయిన్ డోర్‌కు సైతం తాళం వేసిందని తెలిపారు. ఉదయం లేచి తాము ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని పోలీసులకు వివరించారు. ఫిర్యాదు స్వీకరించిన మీర్ చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తామని చెప్పి దిలీప్ ధారను ఇంటికి పంపించారు. అయితే బాధితుడు దిలీప్ ధార తన కుమార్తె కోసం రోజుల తరబడి స్టేషన్ చుట్టూ తిరిగాడు. ఎన్ని రోజులైనా వారి నుంచి ఎటువంటి సమాచారం లేదు. పైగా పోలీసుల నుంచి నిర్లక్ష్యపు సమాధానాలు వచ్చాయి. దీంతో విసిగిపోయిన బాధితుడు తన కుమార్తె దీపికా ఆచూకీ తెలిపేలా పోలీసులను ఆదేశించాలంటూ హెబియస్ కార్పస్ రిట్‌తో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన ధర్మాసనం కేసు పరిష్కారానికి ఓ ప్రత్యేక సీనియర్ అధికారిని నియమించాలని నగర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.అయితే హైకోర్టు ఆదేశించినప్పటికీ పోలీసులు అధికారిని నియమించలేదు. దీనిపై బాధితుడు మళ్లీ పోలీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇదే విషయాన్ని తెలుపుతూ దిలీప్ మళ్లీ హైకోర్టు మెట్లు ఎక్కారు. దీనిపై విచారణ చేసిన ధర్మాసనం పోలీస్ ఉన్నతాధికారులపై సీరియస్ అయ్యింది. కోర్టు చెప్పినా వినరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సరికాదంటూ హెచ్చరించింది. వెంటనే సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలని ఆదేశించింది.

## స్వర్గీయ కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు జయంతి

### - నివాళులు అర్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్



అక్షర విజేత, నారాయణఖేడ్:
నారాయణఖేడ్ మండల్ పంచాగం గ్రామంలో గాల కీర్తిశేషులు స్వర్గీయ కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు జయంతి సందర్భంగా వారి సమాధికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ పూలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో కిశేషులు కిష్టారెడ్డి సోదరుడు పట్లోలా విట్టల్ రెడ్డి,నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్,మాజీ సర్పంచ్ కసయ్య, దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు శివకాంత్ పటేల్,సురేష్ నాయాక్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోఫి రహిమాన్ , గుత్తి రమేష్,బ్రాహ్మమ్,కాలేద్ తదితరులు కలరు

## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్వర్గీయ కిష్టారెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పెద్ద శంకరంపేట మండల నాయకులు రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి పెద్దశంకరపేట మండలం సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్ .నారా గౌడ్. ఆర్.ఎన్.సంతోష్ కుమార్. కుంట్ల రాములు. దశ సంగమేశ్వర్. రాజేందర్ గౌడ్. లక్ష్మీనారాయణ. కలాలి పెర్మల్ గౌడ్. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

అక్షర విజేత, నారాయణఖేడ్ నియోజికవర్గం:
నాగల్గిద్దా మండల్ ఔదాత్ పూర్ గ్రామానికి చెందిన రహీమ్ గారి జన్మదిన సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో నారాయణాఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, పండరి,భూపాల్ తదితరులు కలరు



## మతమార్పిడిలకు పాల్పడితే సహించేది లేదు

- స్కిల్ డెవలప్మెంట్ పేరుతో పేద విద్యార్థులే లక్ష్యంగా మత మార్పిడీలు.
- ఎదురు తిరిగే విద్యార్థులపై క్రిస్టియన్ మిషనరీ బెదిరింపు చర్యలు.
- మతమార్పిడిలను నిరోధించడానికి కార్యాచరణ రూపొందిస్తాం.
- హిందు వాహిని రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు విష్ణు ప్రసాద్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
స్కిల్ డెవలప్మెంట్ పేరుతో క్రిస్టియన్ మిషనరీ ప్రతి శని, ఆదివారం రోజులలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని, ప్రలోభ పెట్టి మతమార్పిడులను చేస్తున్నారు అని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని హిందు వాహిని విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ వాహిని రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు, లీగల్ వింగ్ కన్వీనర్ విష్ణు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఇంజనీరింగ్ కళాశాలల హబ్ గా అభివృద్ధి చెందుతున్న దృశ్య ఇక్కడ చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ మధ్యతరగతి, పేద విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని క్రిస్టియన్ మిషనరీ వారు స్కిల్ డెవలప్మెంట్ పేరుతో హిందూ సమాజానికి వ్యతిరేకంగా మతమార్పిడులకు పాల్పడుతున్నారని తెలుసుకొని వీరపట్నం హిందు వాహిని కార్యకర్తలు ఈ బలవంతపు మతమార్పిడులను ప్రశ్నించగా క్రిస్టియన్ మిషనరీ వారు భౌతికంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై హిందు వాహిని కార్యకర్తలు అన్ని రకాల సాక్షాలతో క్రిస్టియన్ సాహిత్యాన్ని పోలీసు వారికి చూపించడం జరిగింది. ఇది ఇలా ఉండగా సికింద్రాబాద్ ప్రాంతం నుండి క్రిస్టియన్ మిషనరీ వారు ఇబ్రహీంపట్నంకి వచ్చి ఇక్కడి హిందూ వాహిని కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టమని పోలీసు వారిని ఒత్తిడి చేయడం జరుగుతుంది. మేము మతము మారము అని ఎదిరించిన విద్యార్థులను బెదిరించడానికి కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్.ఒ.డి లను ఉపయోగించుకొని విద్యార్థులకు ఫోన్లు చేయించి మీరు క్రిస్టియన్ గా మారకుంటే ఇంటర్నల్ మార్కులు తగ్గించి ఫెయిల్ చేస్తామని బెదిరిస్తున్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే హిందూ వాహిణి ఈ అక్రమ మతమార్పిడులను తీవ్రంగా ఖండిస్తుంది. అంతేకాక పదేపదే దళిత క్రిస్టియన్ అనే పదాన్ని వాడుతూ హిందూ ధర్మం నుండి దళితులను వేరు చేయడానికి కుట్రలు చేస్తున్నారు. ఒకవేళ దళితులు ఎవరైనా మతం మారితే వారు క్రిస్టియన్ (బీసీ.ఈ) అవుతారే కానీ దళితులు కారని, క్రిస్టియన్లు ఎస్సీ రిజర్వేషన్ కు అర్హులు కాదు అని, హిందూ సమాజాన్ని చీల్చి దళితులను మోసం చేస్తున్నారని భవిష్యత్తులో ఇలాంటి మతమార్పిడిలకు పాల్పడితే హిందు వాహిని చూస్తూ ఊరుకోదు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, హిందూ సమాజాన్ని చైతన్యపరిచి మతమార్పిడిలను నిరోధించడానికి తగిన కార్యచరణ, ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని న్యాయ విభాగం కో.కన్వీనర్ గురువయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ శ్రీనివాస్, ప్రాంత కమిటీ మెంబర్ రాములు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ మాననీయ నగర సంచాలక్ అంజన్ కుమార్ రెడ్డి, ఏబీవీపీ కృష్ణ, హిందు వాహిని సభ్యులు అభిషేక్, రోహిత్, వినయ్, అడ్వకేట్ శివకుమార్, భాను, చందు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి 12 వరకు ఏడుపాయల్లో వన దుర్గాదేవి దసరా దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు

### వనదుర్గాదేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# ఏడుపాయల ఈఓ చంద్రశేఖర్







**అక్షరవిజేత, పాపన్నపేట**

తెలంగాణ రాష్ట్రం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో నేటి నుండి 12 వరకు వనదుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం ఉదయం ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై వనదుర్గాదేవి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ ఫంక్షన్ హాల్ లో దేవీ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక మండపాన్ని ముస్తాబు చేశామని,ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 10 రోజుల పాటు వన దుర్గాదేవి అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. నేడు గురువారం ఉదయం 9:30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచన, రుత్విక్ వరణం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, దేవి చతుషష్టి ఉపచార సహిత మహా పూజలతో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా వనదుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పట్టు వస్త్రాలను సమర్పించ నున్నట్లు తెలిపారు. వేద బ్రాహ్మణ పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో నేటి నుండి 12 వరకు ప్రాత కాల సమయంలో మూలవిరాట్ వనదుర్గాదేవి అమ్మవారికి అభిషేకములు, విఘ్నేశ్వర పూజ, చతుషష్టి సహిత ఆవరణ అర్చనలు జరుగుతాయని పేర్కొన్నారు.నేడు గురువారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి- శైలపుత్రీ దేవిగా, 4 న శుక్రవారం శ్రీ గాయత్రీదేవి- బ్రహ్మచారిని, 5 న శనివారం శ్రీ అన్నపూర్ణ- చంద్రఘంట దేవిగా, 6 న ఆదివారం శ్రీ వనదుర్గా- కూశ్మ0డ దేవిగా- 7 న సోమవారం శ్రీ మహాలక్ష్మీదేవి - స్కందమాత దేవిగా, 8 న మంగళవారం శ్రీ దుర్గాదేవి- క్యాత్యాయనీదేవీగా, 9 న బుధవారం శ్రీ సరస్వతీదేవి- కాళరాత్రిదేవిగా, 10 న గురువారం శ్రీ మహిషాసురమర్ధిని -మహాగౌరీ దేవీగా, 11 న శుక్రవారం సర్వనారాయని సిద్ధిరాత్రిదేవి గా, 12న శనివారం విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరిదేవిగా రోజుకో విశేష అలంకారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తారని ఈఓ చంద్రశేఖర్ వివరించారు. అక్టోబర్ 8 న మంగళవారం వనదుర్గాభవాని మాత అమ్మవారికి బోనాలు తీసే కార్యక్రమం ఉంటుందన్నారు.అక్టోబరు 11 న శుక్రవారం ఉదయం 11 గంటలకు సుహాసిని పూజ,చండీహెూమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేవీ నవరాత్రుల్లో భక్తులు రూ.1116 చెల్లించి గోత్రణామాలతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పది రోజుల పాటు అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేశామన్నారు.దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలలో ప్రతీరోజు భక్తిరసమయ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలునిరంతరం కొనసాగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవిత్ర దేవీశరన్నవ ఉత్సవాల్లో పాల్గొని వన దుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు ను స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ చంద్రశేఖర్,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

### జిల్లా పోలీస్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని మరియు స్వతంత్ర

### సమర యోధుడు భారత దేశ రెండవ ప్రధాని శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి 120వ జయంతిలను

# పురస్కరించుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

ఐపీఎస్ వారి చిత్ర పటాలకు పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీపిత మహాత్మాగాంధీ తన సిద్ధాంతాలైన సత్యం ,అహింస తో దేనినైనా సాధించవచ్చు అని నమ్మిన వ్యక్తి అని,సత్యాన్ని, అహింస ను పాటించడం లో ప్రపంచ మానవాళికి అదర్శ%శీ%గా నిలిచారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం లో అతివాదులను, మిత వాదులను ఏకతాటిపైకి తీసుకువచ్చి భారత స్వాతంత్ర్య పోరాటం లో విజయం సాధించారని , సమాజం లో జరిగే రుగ్మతలకు వెంటనే స్పందించేవారని, తను నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే వారని అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఉద్యమాలను అహింస మార్గం లో నడిపించారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి అని, మద్యపానం మాదకద్రవ్యాలు లేని భారతాన్ని చూడాలని కళగన్నారని , ఆడవాళ్ళ కూడా అర్ధరాత్రి ఒంటరిగా స్వేచ్ఛగా తిరిగేంత స్వాతంత్రం కావాలని ఆశించారు అని ఆయన ఆశయాలని సాధించే దిశలో మన మందరం




శ్రమించాలని అన్నారు.లాల్ బహుదూర్ శాస్త్రి గురించి మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదానిచ్చి దేశానికి సైనికుల, రైతుల గొప్పదనాన్ని తెలియజేసిన వ్యక్తి అని, భారత రెండవ ప్రధానిగా చక్కటి పారదర్శకమైన పాలన అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గద్వాల్ ఇంచార్జి సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ లు వెంకటేష్, హారీఫ్, ఎస్బి, ఐటీ సిబ్బంది, సాయుధ దళ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### భారతజాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ..

# జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

జోగులాంబ గద్వాల జిల్లా సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి భారతజాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీజీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి, అలాగే రాజీవ్ మార్గ్ లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ "అహింస" సత్యాగ్రహ సిద్ధాంతాలతో భారత స్వాతంత్ర్యం కోసం శాంతియుతమైన మార్గంలో పోరాడిన యోధుడని అన్నారు. దారిద్రియ నిర్మూలనకు, సామాజిక సమానత్వం కోసం కృషి చేసారని, దేశ స్వాతంత్ర్య సాధనలో వారి పాత్ర కీలకమని గాంధీజీ సేవలను అయన కొనియాడారు. మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ అహింస, సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడలలో ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అలాగే జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, ఏ.ఓ. వీరభద్రప్ప, తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



### భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన



**అక్షర విజేత గట్టు:**

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ మల్దకల్ మండల కేంద్రానికి చెందిన మల్దకల్ అనారోగ్యంతో మృతి చెందాడు వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు శేఖర్ నాయుడు .రాము గంజిపేట రాజు శ్రీరాములు ముని తిమ్మప్పగౌడ్ నరసింహులు గంగాధర్ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.ం

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత గట్టు:**

మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం.నందు నేడు గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి బ్రిటిష్ వారి దాస్య శృంకలాలను తెంచడం మరియు భారత దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గంజిపేట రాజు శేఖర్ నాయుడు .రాము శ్రీరాములు ముని తిమ్మప్ప గౌడ్ మాజు అనిల్ గంగాధర్ కామేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు!!

**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ కాలనీలో ఈరోజు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు. ఈసందర్భంగా మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అహింస, శాంతి యుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన మహాత్మా గాంధీ గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో బోదులుబండ సోసైటి డైరెక్టర్ గండారపు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకుమాని మల్లీకార్జున్, సిపిఎం నాయకుడు కొల్లి గోపాలరావు, గుడిమెట్ల శ్రీనువాసరావు, మద్దినేని రవికుమార్,గుగులోతు స్వామినాయక్, బడుగు మాధవరావు, మహేశ్వర అప్పారావు, పిట్టల వెంకన్న, రంగు వేణు, పయ్యావుల వినోద్ కుమార్, ఎచ్చెర్ల గౌరిశంకర్, దొండా వెంకన్న, సైదులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



### మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత అయిజ:**

సత్యం శాంతి అహింసా మార్గములకు మారు పేరు గాంధీజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అలంపూర్ నియోజకవర్గం జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘ కార్యాలయంలో నేడు గాంధీ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి బ్రిటిష్ వారి దాస్య శృంకలాలను తెంచడం మరియు భారతదేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించారని కొనియాడారు ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం ఆనందంగా ఉందని అలాగే గాంధీ కలలు కన్న స్వరాజ్య స్థాపణలో ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు అని ఆనాడే గాంధీజీ సూచించారని ఇట్టి అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు అందరూ కలసికట్టుగా శ్రమించాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా సిబ్బంది చే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి కౌన్సిలర్లతో కలిసి శ్రమదానం చేశారు కార్యక్రమంలో కౌన్సిలర్ చాకలి నర్సింహులు బీఆర్ఎస్ నాయకులు తెలుగు ఆంజనేయులు ఉప్పరి చందు మునిసిపల్ ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు సిబ్బంది మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా

# నివాళులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట**

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ.. గాంధీ జయంతి సందర్భంగా.. ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతిమంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించిన ఘనుడని కీర్తించారు. అలాగే చేతిలోని భగవద్గీత ఈ దేశానికి ఊతమని ఉదహరించి, స్వతంత్ర భారతం కోసం ఆంగ్లేయులను ఎదురించి, భరతమాత సంకెళ్లు తెంచిన మన జాతిపిత మహాత్మా గాంధి గారికి నమస్సుమాంజలి ఘటించుకుంటూ.. నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడని, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యుడని కొనియాడారు. అంతేగాక దేశం కోసం నిత్యం పరితపించిన దేశభక్తుడని, స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నమస్సుమాంజలులు తెలియజేస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు భానోత్ వీరన్న, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ కుమార్, 2వ వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్,



గూడూరు సందీప్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, బిజెపి ఎస్టి మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు బానోతు రాజేందర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తౌటం నిశాంత్ ,బిజెపి ఉపాధ్యక్షులు ఠాకూర్ శివంజన్ సింగ్ ,వల్లాజీ నరేందర్ ,విజయ్ సింగ్, కందికొండ శ్రీనివాస్, నూనె రంజిత్, వరంగల్ జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, బిజెపి నాయకులు పోనుగొంటి రవీంద్ర చారి, చిలుక కుమార్, సోమన్న, కోల హేమంత్, అబ్బరబోయిన రాజు, వినోద్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్య అధికారిని సన్మానించి పేట మండల నాయకులు...

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట:**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించిన అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యాధికారి డి. వెంకటేశం గారిని పేట మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకులు ఇన్చార్జిలతోనే విద్యాధికారులను మూడు మండలాలకు ఒక్కరి చొప్పున ఇన్చార్జిలను నియమించారు. విద్యార్థుల భవిష్యత్తును మరియు పాఠశాలల కు సంబంధించిన సదుపాయాలు ఏమైనా ఉంటే చేయించగలరని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ . వెంకట్ రాములు. వేణుగోపాల్ గౌడ్. సుభాష్ గౌడ్.చాకలి నారాయణ. పున్నయ్య.



విట్టల్ రెడ్డి. రవి. మరియు, ఏఎన్ఎంలు. అంగన్వాడి కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి అహింస సిద్ధాంతాలను అందించిన మహనీయుడు గాంధీ.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ చౌరస్తా వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, మాజీ జడ్పిటిసి భూపతిగల్ల మైపాల్, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, ముత్యాల రాజశేఖర్ రావు, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు ఈర్లపల్లి సునీత వెంకటరెడ్డి, ఆకుల



మమత ఆనంద్, నరాల విశాల విద్యాసాగర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చారకొండ ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

# గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

**అక్షరవిజేత,చారకొండ:**చారకొండ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2025-2026 పనిలో భాగంగా రైతులతో ఉపాధి హామీ పనుల ప్రణాళిక పై కార్యక్రమంలో నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళికను గ్రామసభలు నిర్వహించి రైతులతో పనులను సేకరించి ప్రణాళిక తయారు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బాలరాం గౌడ్,గణేష్ గౌడ్,పంచాయతీకార్యదర్శులు,ఫీల్డ్అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బంది,గ్రామాలలోని రైతులు,యువకులు పాల్గొన్నారు.

## శివార్ వెంకటాపూర్ లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో బుదవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డెబోర రాణి, సెక్రటరీ నవ్య, మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని, అహింస మార్గంతో విదేశీ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో అందరం నడవాలని, వారు చూపిన బాటలో యువత పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రసాల లక్ష్మి, డీలర్ మమత కనకయ్య,బండారు వెంకటేష్, బాలచంద్ర%శీ%, గుర్రాల రాజు, కనకరాజు, ఎర్రయ్య,మల్లేశం వెంకటయ్య, కిష్టయ్య,జందారి, ఆజాం, రాజు, వెంకటయ్య,పరిశుద్ధ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొమురవెల్లిలో మహాత్మా గాంధీ జయంతి



**అక్షర విజేత, కొమురవెల్లి:**

కొమురవెల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల ఉపాధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ లు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్

### కార్యాలయాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి , కుక్కల హనుమంత రావు, హఫీజ్, రామ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగా నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, వీరా రెడ్డి, సెట్రాం నాయక్, రాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

## జాతిపిత మహాత్మాగాంధీ కి పీఆర్ టీయూ ఘననివాళులు

**అక్షరవిజేత,పాపన్నపేట**

జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం మెదక్ జిల్లా పిఆర్ టీయూ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ, ప్రధానకార్యదర్శి ఎం సామ్యనాయక్, పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి , జిల్లాఅసోసియేట్ తాళ్ల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సంతోష్ కుమార్ , నరేందర్ రెడ్డి , ధనంజయ్ , జనార్ధన్, హరిబాబు, పంతులు రాజు, వెల్దుర్తి శ్రీనివాస్, యాదవ రెడ్డి ,ఖదీర్ పాష, నందరం రఘు బాబు,సిద్ధిరాములు మార్గం, విక్రాంత్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.





# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం - గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత - జగ్గయ్యగారి శేఖర్






**అక్షర విజేత గజ్వేల్:** వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కోమటిబండ లోని అటవీ ప్రాంతంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో తుంకుంట నర్సారెడ్డి అటవీశాఖ అధికారి లతో కలిసి విత్తనాలను చల్లారు ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని వారు చేస్తున్న సేవలు చాలా అద్భుతమని, ఇవి విత్తనాలను అడవిలో చల్లడం అనే ఆలోచన అభినందనీయమని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం చాలా సంతోషమని, మొక్కలు నాటడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని వారన్నారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్లబ్ వారి ఆదేశానుసారం కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థినీలు తయారుచేసిన 30000 సీడ్ బాల్స్ ను గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అటవీ శాఖ అధికారి సహకారంతో తమ ప్రియతమ నేత నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ ను అడవిలో చల్లడం ఆనందంగా ఉందని ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం మా వాసవి క్లబ్ ద్వారా చేయడం మేం అదృష్టంగా భావిస్తున్నామని ఈ అద్భుతమైన కార్యక్రమానికి సహకరించిన మా వాసవి క్లబ్ సభ్యులకు, మెంబర్లకు ,ఆర్యవైశ్య సోదరులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ , మతిన్ ,సిద్ది నవీన్, గంగిశెట్టి ఉమేష్ ,బుస్స నితీష్, ఉప్పల చంద్రశేఖర్ , బుస్స సిద్దేశ్వర్ ,ఉప్పల కృష్ణమూర్తి, హనుమన్ శ్రీనివాస్ ,ఉప్పల శ్రీనివాస్ ,సిద్ధి రామచంద్రం, గంగ రమేష్, కాశీనాథ్ ,బేల్దే శంకర్ ,నంగునూరు సత్యనారాయణ ,బండ శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ , పడకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి స్కూల్ నాగల్ గిద్ద ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.** నాగల్ గిద్ద మండలంలోని శ్రీ గాయత్రి స్కూల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగినది. ఈ సంబరాలలో విద్యార్థులలో రకరకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి తీసుకొని రావడం జరిగినది. అనంతరం ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఐక్యతకు చిన్నమని ఈరోజు వివిధ ప్రదేశాల్లో ఎక్కడున్నా, వారు తమ సొంత ఊరికి చేరుకొని సంబరాల్లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ హనుమంత్ రావు, పాఠశాల యజమాన్యం జగన్, తుకారం, ఉపాధ్యాయులు దత్తు, శ్రీధర్, సురేష్, గంగామణి, మమత, నిఖిత, ప్రియాంక, శాస్మిత, మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుంది

## కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్.





**అక్షరవిజేత ఏర్గట్ల :** కష్టపడి పార్టీకోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా గుర్తింపు ఉంటుందని బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ అన్నారు. దొంచంద గ్రామానికి చెందిన కొరిపల్లి లింగారెడ్డి కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ధోంచంద గ్రామస్తులతో వచ్చి మోర్తాడ్ లోని ప్రజా నిలయం లో సునీల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి రైతు,నాగలి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు ,పదవులు రాలేదని బాధపడనవసరం లేదని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్య క్రమంలో తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలియజేశారు. గ్రామాలలోని సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా దోచంద గ్రామానికి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి అభివృద్ధి పనుల కోసం, కుల సంఘాల నిర్మాణాల కోసం మంజూరైన ప్రోసిడింగ్ కాపీలను గ్రామ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివనోళ్ళ శివకుమార్, ఏర్గట్ల మండల పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి, మండలంకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు, దోమ్ చందా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ ను సన్మానించిన మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**అక్షరవిజేత, పాపన్నపేట** మెదక్ జిల్లా పి ఆర్ టి యు నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన సుంకరి కృష్ణ ను మెదక్ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుంకరి కృష్ణ ఉపాధ్యాయ రంగానికి చేసిన సేవలను చంద్రపాల్ కొనియాడారు. ఉపాధ్యాయులకు మరింత సేవలందించి, భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని చంద్రపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ కి ఘననివాళులు

**అక్షరవిజేత,పాపన్నపేట** పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గ్రామ సచివాలయం పంచాయతీ ముందు ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసీయస్ చైర్మన్ దత్తురాజ్, మాజీ సర్పంచ్ రాణి కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పరమశివానందం, ఉపాధ్యాయులు దుర్గాగౌడ్, లింగం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రంలో స్థానిక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం రోజు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండల్ అధ్యక్షతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రేత్యేక పూజలు నిర్వహించి, కేక్ కటింగ్ చేసి ఇందులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



## బ్రాహ్మణునికి గోదానమిచ్చిన శశిధర్ రెడ్డి దంపతులు



**అక్షరవిజేత,పాపన్నపేట** శ్రీ మహాలయా పెద్దల అమావాస్య సందర్భంగా పాపన్నపేట మండలం యూసుఫ్ పేటలోని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రాహ్మణునికి శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి సునీతారెడ్డి లు గోదానము క్రింద గోవును దానమిచ్చారు.ద

## జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ



**అక్షరవిజేత ఏర్గట్ల :** ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాదాత, క్రీడాదాత అయినటువంటి చిట్టాపూర్ వాస్తవ్యుడు వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఏనుగు దయానంద్ రెడ్డి, తడపాకల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల కు యాభై వేల రూపాయల విలువచేసి వాలీబాల్ నెట్ కోకో సామాగ్రి పిల్లలకు క్రీడా దుస్తులు, ఒక లక్ష రూపాయల విలువ చేసే స్కూల్ డెస్క్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి తడ్ పాకల్ గ్రామ ప్రజలు, బాల్కొండ పీడీ వెంకటేశ్వర్లు, చిట్టాపూర్ గణేష్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి పొంగులేటి ఖమ్మం, కార్యాలయాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:-**
తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, క్యాంప్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి , కుక్కల హనుమంత రావు, హఫీజ్, రామ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగా నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, వీరా రెడ్డి, సెట్రాం నాయక్, రాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ని గాంధీజీ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్రం సాధించి ప్రపంచానికి ఆదర్శంగా గాంధీజీ నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆద్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు....

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపు మేరకు ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ అద్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాల నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి గాంధీ గారని ఆయన అన్నారు. గాంధీ చూపిన మార్గంలో పనిచేసి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ పల్లి మండల అధ్యక్షులు మునగాల శివ, భూతం అజయ్ , విజేయుడు, వాల్ సింగ్, ఎలుక జాలెందర్, సయ్యద్ మొయిన్,



కుంభం మధు, రామవత్ వంశి, యెనిమల రమేష్, నాగార్జున, రాహుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**అక్షరవిజేత,చొప్పదండి:**
చొప్పదండి పట్టణంలో మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని అలాగే వారి ఆశయ సాధనకై నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మార్కెట్ పాలకవర్గ సభ్యులు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, చుప్ప శ్రీనివాస్, చిలుక సంజీవ్, జక్కుల అనిల్ కుమార్, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్ నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, చీకటి కుమారస్వామి, పెద్ది రాజేందర్, దూస కైలాసపతి, గడమల్ల గంగారాం, నూనె చందు, మారం శ్రీనివాస్ యాదవ్, పెద్ది శ్రీనివాస్, దొంగరి రమేష్, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, ఇరుకుల్ల సంతోష్, తోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



## పాములపర్తి గ్రామంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మనప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మార్కుక్ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో, జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వారి యొక్క సేవలను స్మరించుకుంటు పాములపర్తి గ్రామంలో మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ లు కొట్టి కాంగ్రెస్ పార్టీ అధర్వంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కనకయ్య గౌడ్ , ఉప్పసర్పంచ్ పద్మనర్సింలు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేషగౌడ్ , క్రాంతి కుమారు, కిషన్, లక్ష్మణ్, రామగౌడ్, చెక్కలి మలేశం, రాజయ్య, సత్తయ్యగౌడ్, మహేష్, స్వామి, కిష్టయ్య, రగుపతి, తదితరులు పాల్గొన్నారు.



## బి.ఆర్.ఎస్ నాయకుని కుటుంబానికి పరామర్శ



**అక్షరవిజేత ఏర్గట్ల :**
బాల్కొండనియోజక వర్గంలోని ఏర్గట్ల మండలం తడ్ పాకల్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకుడు అశోక్ బార్య సుష్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అశోక్ కుటుంబాన్ని మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు . కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు.. ఈ కార్య క్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పూర్ణ నందం,ఉపేందర్,మధుసూదన్,ప్రకాష్, అశ్రాఫ్, బద్దం శ్రీనివాస్, కిషన్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కుక్ మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉప అధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి జి కిషోర్ , శ్రీనివాస్ రెడ్డి, పుట్ట నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తి లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చెబర్తి గ్రామంలో బుదవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆరిఫా, కార్యదర్శి సిద్ధేశ్వర్, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ స్వామి,మాజీ కో ఆప్షన్ సభ్యులు గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని, అహింస మార్గంతో విదేశీ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో అందరం నడవాలని, వారు చూపిన బాటలో యువత పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం,నాయకులు సంజీవ్,జయరాం,ఆంజనేయులు, బాల నర్సయ్య,తోట బాలకృష్ణ,కొత్త శ్రీనివాస్, గుడాల నరేష్,నవీన్,తోట గంగాధర్, గ్యార నవీన్, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,అంగన్వాడీ,టీచర్లు,ఆశ వర్కర్లు,యూత్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పిసిసి చీఫ్ స్వాగత ర్యాలీ జయప్రదం చెయ్యండి

# టీపిసిసి అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్

**అక్షర విజేత, మోర్తాడ్ :**
పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి తొలి సారి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టానున్నారు. ఈ ర్యాలీ ని విజయవంతం చెయ్యాలని పిసిసి అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్ పిలుపు నిచ్చారు. బుధవారం రోజున మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. బిసి కమీషన్ ఇచ్చిన నివేదిక అదారం గానే బిసి కుల ఘనన నిర్వహించి, బిసి కులగనన అదారం గానే స్థానిక ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. హైడ్రా పై ప్రతీ పక్షాలు డ్రామాలు ఆడుతున్నాయని,హై డ్రా కేవలం నిబంధన లకు విరుద్ధం గా నిర్మించిన కట్టదాలను మాత్రమే కూల్చి వేస్తుందని దానివల్ల హైద్రాబాద్ సిటీకి వర్షకాలం లో వరద ప్రభావం నుండి జరిగే విపత్తు లను తప్పించు కోవచ్చని, ఇది మా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపిత నిర్ణయం అని ఇది గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్ల వర్షాకాలం వరదల వల్ల సిటీ మొత్తం జలమయమవుతుందని దానిని తప్పించేందుకేఈ హైడ్రా నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు.మేము గత ప్రభుత్వ %శీ% మాదిరిగా కాళేశ్వరం ఇతరత్ర ప్రాజెక్ట్ పేరుతో దోచుకో వడం లేదన్నారు. గత ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దాణం చేసినప్పటికీ సత్యాలను విషయంలో గత ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయారు.మా ప్రభుత్వ చేసే సాహెూ సోపితే నిర్ణయాలకు రేవంత్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు రావడం చూసి ఓర్వలేక మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది. ఇలాంటి




విషయాలు మానుకోవాలని ప్రతిపక్షాలకు హెచ్చరించారు. మేము గత ప్రభుత్వాల మాదిరి ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడం లేదని కేవలం హైదరాబాద్ అభివృద్ధి కోసమే ఇలాంటి సాహసోపిత నిర్ణయాలు తీసుకుంటున్నామని దానికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో డి సిసి వై స్ ప్రెసిడెంట్ శివాన్నోళ్ల శివకుమార్,మోర్తాడ్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్యాల రాములు, ఎర్గట్ల మండల్ ప్రెసిడెంట్ దేవారెడ్డి,వైశ్రీ, దేవేందర్, పడిగేల ప్రవీణ్, సొసైటీ డైరెక్టర్ మహిపాల్, పుప్పాల అశోక్, కుదురుపాక ప్రవీణ్, అనిల్, గంగా నర్సయ్య, సురేష్, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**అక్షర విజేత, ఏర్గట్ల :**
ఏర్గట్ల అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ,ప్రసాద వితరణ కార్యక్రమంజరిగింది.ఇట్టి అన్న దాన కార్యక్రమానికి బద్దం శ్రీనివాస్ రెడ్డి.లావణ్య దంపతులు (శ్రీ రాజరాజేశ్వరి ప్లంబింగ్ సానిటరీ) ఏర్గట్ల దాతలుగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గుల్లే రాజేశ్వర్, కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, గ్రామకమిటి క్యాషియర్ సోమా లింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ మధుసూదన్ ,బద్దం ప్రభాకర్ రెడ్డి ,కుశ లిబద్రి ,మగ్గిడి వెంకటేష్ గౌడ్, తోకల శ్రీనివాస్ ,దోంచందా ఎర్ర శషేంధర్,సున్నపు అంజయ్య , రాములు గౌడ్, మట్కామ్ భూమేష్, రొక్కెడ మోహన్, రాజారామ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రుక్మాపూర్ గ్రామసభలో లో జాతిపిత వేడుకలు





**అక్షరవిజేత,చొప్పదండి:**
చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామకార్యదర్శి మాచర్ల విజయ ఆద్వర్యంలో జరిగిన "గ్రామ సభ " లో పాల్గొన్న తాజా మాజీ ఎం పి పి చిలుక రవీందర్ గ్రామ సభనుద్దేశించి మాట్లాడుతూ నేడు దేశ స్వాతంత్ర మహెూసంగ్రామ రథసారధి మన జాతీపిత మహెూత్మ గాందీ జయంతిని పురస్కరించుకొని గ్రామగ్రామాన నేడు గ్రామసభలు నిర్వహించుకోవడం జరుగుతుంది అందులోభాగంగా నేడు మన గ్రామంలో మహెూత్మ గాంధీ చిత్రపటానికి ఘనమైన నివాళి అర్పిస్తూ గ్రామ సభను జరుపుకుంటున్నాము. గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం గ్రామంలోని ప్రజలతోపాటు ,పాలకవర్గం , అధికారుల సమన్వయం అన్నీ కలిస్తేనే అభివృద్ది జరుగుతుందని, అందరి సహాయసహకారాలతో రేపు జరగబోయే సద్దుల బతుకమ్మ, దసరా పండగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని హితవుపలికారు. తదనంతరం గ్రామ కార్యదర్శి స్వంత ఖర్చుతో గ్రామ పంచాయతీ సిబ్బందికి నా చేతులమీదుగా నిత్యవసరసరుకులను పంపిణీ చేయించినందుగాను గ్రామ కార్యదర్శి విజయ ని అభినందిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య,మజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, మాజీ ఎం పి టి సి ముద్దసాని రంగయ్య, శ్రీ వేంకటేశ్వర సేవా సమితి అద్యక్షులు గాండ్ల సతీష్, తాజామాజీ వార్డు సభ్యులు ముద్దసాని సంపత్,తాటికొండ లక్ష్మీ రవీందర్, డీలర్లు వనిత, రాము, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీదేవి, వీ వో కవిత,కారోబార్ సలీం,గ్రామ పంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గ మండల కేంద్రమైన కమ్మర్పల్లి గ్రామంలో గల గాంధీ విగ్రహం వద్ద కమ్మర్పల్లి మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఘనంగా గాంధీ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి ఆధ్వర్యంలో నూతల కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ, చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, కమ్మర్ పెల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్

# శాస్త్రి జయంతి వేడుకలు



**అక్షర విజేత నందిపేట్ :**
మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గుడిసెల భూమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది, సర్వమత సమానత్వం శాంతి వాదం గొప్ప సిద్ధాంతి ఇల్లాంటివి ఎన్నో ఉన్నాయి. సత్యం న్యాయంకోసం ఎంతో పోరాడాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భరత్ రెడ్డి, నీటిపారుదల చైర్మన్ బార్ల నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపి గౌడ్, ముఖేష్ యాదవ్, సురేష్ యాదవ్, రామకృష్ణ, బార్ల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా విగ్రహాని ఆవిష్కరించిన

### ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి.

**నారాయణఖేడ్ నియోజికవర్గం**
నారాయణాఖేడ్ మండల్ అబ్బేందా గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా నూతన మహాత్మా గాంధీ విగ్రహం ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కలిసి ఆవిష్కరిచారు ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూసత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నేడు జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ చేయడం మంచి నిర్ణయం అన్నారు ఈ కార్యక్రమం లొ పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్,నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నారాయణాఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,నారాయణాఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,నారాయణాఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, నారాయణాఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ షెట్, కౌన్సిలర్ వివేకానంద మహేందర్, రాజేష్,మాజీ ఎంపీపీ జులనాయక్,శంకర్ గౌడ్,కలయ్య స్వామి, మాలశెట్టి, శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ జగ్గు , మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్,జైరాజ్,గుత్తి రమేష్, భూపాల్, సోఫి ,గ్రామం పెద్దలు కలరు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**అక్షరవిజేత ఏర్గట్ల :** ఏర్గట్లలో మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహాన్ని పూలమాలతో అలంకరించి బాపూజీ అమరహై ,బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినదిస్తూ మహత్మా గాంధీ ఆశయసాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సాధన కొరకు గాంధీజీ త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ మధుసూదన్, వాసం మనోజ్ కుమార్, రఫీక్, పిట్ల నవీన్ ,సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం.
## ..... డాక్టర్ కోడి శ్రీనివాసులు - అరుణ.







**అక్షర విజేత, చండూరు :** పేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని ఆ ఫౌండేషన్ ట్రస్టీ లు డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు అన్నారు. రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు పదవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. గాంధీ జయంతి ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణ లు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తాం అని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులకు స్కూల్ ఫీజు లలో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగా లేని నిరుపేదలకు మెడిసిన్ కొనుగోలు కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, ఋషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో పలు అంశాలు తీర్మానం.
## జాతీయ ఉపాధి హామీ ప్రణాళిక, స్వచ్ఛత ఈ సేవ ముగింపు గ్రామసభ.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ముకునూరు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ జాతీయ ఉపాధి హామీ ప్రణాళిక, స్వచ్ఛత ఈ సేవ ముగింపు గ్రామసభ నిర్వహించడమైనది. ముందుగా మహాత్మా గాంధీ ఫోటో కి పూలమాలవేసి ఉపాధి పనులపై స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలపై 2025 -26 సంవత్సరం జిపిడిపి యాక్షన్ ప్లాన్ పై మాట్లాడి పలు అంశాలు తీర్మానించారు. బుధవారం నుండి నవంబర్ 30 వరకు మా గ్రామంలో చేపట్టబోయే పనుల ప్రణాళికను తయారు చేయాల్సిందిగా తీర్మానించిచారు. విరాళాధాత ఎస్బిఐ బ్యాంక్ ప్రవీణ్, అంగన్వాడి విద్యార్థుల కోసం చైర్స్ డొనేట్ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక జత షూస్ సాక్స్ విరాళంగా ఏఎస్ఐ శేఖర్ డొనేట్ చేయడం జరిగింది. ఈ విధంగా గ్రామపంచాయతీకి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ధన్యవాదములు తెలిపారు. గ్రామ సభ అనంతరం



స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి గ్రామసభ ముగించారైనది. ఈ గ్రామసభలో ఎంపీడీవో మేడం వెంకటమ్మ, ఏపీడి సక్రియ నాయక్, ఏపీవో తిరుమల చారి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఈసీ రవి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగం, కారోబార్ ఉస్మాన్, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, కూలీలు పాల్గొనడం జరిగింది.

# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి
## మహాత్ముల సేవలు మరవద్దు: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్:** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నాయకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తుడు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.



# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలతో ఘన నివాళి
## మహాత్ముల సేవలు మరవద్దు: సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్:** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రాలను అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యక్రమంలో బుధవారం నాడు ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహనీయులు మన దేశానికి ఎంతో సేవ చేశారని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. మాజీ ప్రధాని నేటి నాయకులకు ఆదర్శప్రాయుడు, నిరాడంబరుడు, నిష్కలంక దేశభక్తుడు, నిజాయితీకి నిలువుటద్దం, దార్శనికుడు లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.



## దేవరకొండ బస్ స్టాండుకు కుర్చీల బహుకరణ...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్** దేవరకొండకి చెందిన గౌని శివరాం గౌడ్ కుమారుడు వేణునాదంగౌడ్ జ్ఞాపకార్థం బస్టాండ్ ఆవరణలో కుర్చీలు అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు శివరాం గౌడ్ మాట్లాడుతూ.. పట్టణంలో మార్కెట్ యార్డ్, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో బాటసారుల కోసం 17 కుర్చీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంటల విజయ్, చెనగానీ వెంకటేశ్వర్లుగౌడ్, గౌని ఆదిత్య గౌడ్, బస్టాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో గాంధీ జయంతి...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్** దేవరకొండ మునిసిపల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీజీ చూపిన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, దేవేందర్ నాయక్,సక్రు నాయక్,పొన్నెబోయిన సైదులు, గాజుల మురళి, నాగార్జున చారి, నీలా రవి పాల్గొన్నారు.ద

## దేవరకొండలో మహాత్మా గాంధీ జయంతి...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవడమే మనం మహాత్ముడికి ఇచ్చే ఘనమైన నివాళి అని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహెూన్నత వ్యక్తి అన్నారు.

## మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్** దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ.. ఆంగ్లేయుల నుండి భారతమాత సంకెళ్లను విడిపించడానికి మహాత్మా గాంధీ తన జీవితాన్ని పణంగా పెట్టి అనేక ఉద్యమాల ద్వారా అహింసా మార్గంలో పోరాడి భారతదేశానికి స్వాతంత్రం అందించడంలో ప్రముఖమైన పాత్ర పోషించారని కొనియాడారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు...
## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గాంధీ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర ఉన్నతాధికారులు అధికారులు, ఉద్యోగు లు పాల్గొన్నారు.



# దోపిడీ దొంగలు అరెస్టు

## మహిళతో సహ ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

జిల్లాలో దారుణంగా గాయపర్చి దోపిడి లకు పాల్పడుతున్న ఒక మహిళతో సహ ముగ్గురు నిందితులను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు . వీరి నుండి పోలీసులు తొమ్మది వందల నగదు , ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనమం చేసుకున్నారు,పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జన్ను రాజ్ కుమార్, వయస్సు:23 సంవత్సారాలు, లష్కర్ సింగారం, 2) కట్కురి యాకుబ్ వయస్సు: 30 సంవత్సారాలు, పోచమ్మ మైదాన్, వరంగల్ ,3)కట్కురి రేణుక, వయస్సు:22, పోచమ్మ మైదాన్, వరంగల్ కు చెందిన వారిగా గుర్తించడం జరిగింది .ఈ అరెస్ట్ సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దేవన్నపేట ప్రాంతానికి చెందిన బాధితుడు గడిచిన సెప్టెంబర్ ముప్పై వ తారీకున మధ్యాహ్న సమయంలో దేవన్నపేట కు వెళ్లేందుకు కిరాయి ఆటో కోసం గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగివుండగా నిందితులు ముగ్గురు ఒక్కసారిగా వెనుక నుండి వచ్చి బాధితుడుని తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మ కుంట శ్మశాన వాటిక వద్దకు తీసుకపోయి అక్కడ బాధితుడుని నిందితులు మరో మారు తీవ్రంగా కొట్టి అతని వద్ద వున్న పదివేల రూపాయలు , ఒక సెల్ ఫోన్ ను దోచుకోవడంతోపాటు బాధితుడి గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయల నిందితులు తమ ఖాతాలోకి డబ్బులను బదిలీ చేయించుకున్నారు. అనంతరం నిందితులు ముగ్గురు




అక్కడి నుండి తప్పించుకునిపోయారు . బాధితుడు హనుమకొండ కొండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిందితులను గుర్తించిన పోలీసులు బుధవారం రోజున ఉదయం హనుమకొండ బస్ స్టాండ్ లో అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్ , ఎస్. ఐ సతీష్ , హెడ్ కానిస్టేబుల్ రాహూఫ్ , కానిస్టేబుల్ గౌస్ పాషా ను ఏసీపీ అభినందించారు.

## డీజే వినియోగంపై నిషేధం వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్..

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా ప్రజలు, ముఖ్యం గా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణం తో ఇకపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డి. జే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందన్నారు పోలీస్ కమిషనర్ తెలిపారు.



## "మహాత్మాగాంధీ జయంతి" సందర్భముగా "ఖైదీల సంక్షేమ దినోత్సవము"

## -ఏ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి, జిల్లా జైల్, ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-**

జిల్లా జై ఖమ్మం వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించుట జరిగినది. అతిధులుగా జి రాజగోపాల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్, ఖమ్మం, కె.వి చంద్రశేఖర్ రావు, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ఆథారిటి,ఖమ్మం మరియుశ్రీ జి వెంకటేశ్వర్లు జిల్లా సబ్ జైల్లో అధికారి పాల్గొనుట జరిగినది. ఇట్టి కార్యక్రమమును ముందుగా జి రాజగోపాల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్, ఖమ్మం, కె.వి చంద్రశేఖర్ రావు, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ఆథారిటి,ఖమ్మం వారు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించుట జరిగినది. . అనంతరము ఏ. శ్రీధర్, పర్యవేక్షణాధికారి, జిల్లా జైల్, ఖమ్మం: వారు మొదటగా మాట్లాడుతూ మహాత్మాగాంధి గొప్పతనం ఆయన మనకు నేర్పిన అహింస సిద్ధాంతములను గురించి మరియు ఈ సంవత్సర కాలములో జైలు నందు చేపట్టిన అనేక ప్రగతి కార్యక్రమములును వివరిస్తూ, ముద్దాయిలకు జైళ్ళ శాఖ ఇస్తున్న అనేక సౌకర్యాలు అనగా మెప్మా ద్వారా వృత్తి విద్యలు నేర్పించుట, విద్యాదానం ద్వారా నిరక్షరాశులను అక్షరాశ్యులుగా మార్చుట పెట్రోలు బంకులలో ఉద్యోగాలు కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు లోన్స్ ఇచ్చుట ద్వారా సహాయం అందించుట వంటి కార్యక్రమములు చేపడుతున్నట్లుగా తెలిపినారు. తదుపరి ఆత్మీయ అథిదిగా విచ్చేసిన జి వెంకటేశ్వర్లు జిల్లా సబ్ జైల్లో అధికారి మాట్లాడుతూ విచారణ ఖైదీలు వారికీ గల ఉచిత న్యాయ సహాయం ఉపోయోగించుకొని బెయిల్ పొందాలని తెలియచేసారు. కె.వి చంద్రశేఖర్ రావు, , సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ కం. సీనియర్ సివిల్ జడ్జ్, ఖమ్మం ఖైదీలకు ఎప్పుడు కావాలన్నా న్యాయ సహాయం అందిస్తామని తెలియచేసారు జి రాజగోపాల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్, ఖమ్మం మత్తు పదార్థాలు మరియు పోక్సో కేసులలో శిక్షలు తీవ్రంగా ఉంటాయని వాటికీ దూరంగా ఉండాలని, మీకు గల సమస్యలను న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా పరిష్కరిస్తామని






తెలియచేసారు ఈ సందర్భముగా ఆటలు పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు జి రాజగోపాల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్, ఖమ్మం,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్, ఖమ్మం చేతులు మీదుగా అందించడం జరిగినది కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఏ శ్రీధర్ మరియు జైలర్లు సక్రనాయక్ లక్ష్మీనారాయణ మరియు సుభాష్ హనుమంతరావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులలో నూతన ప్రణాళికలు నిర్వహించిన అధికారులు

**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోన్ పాల్ గ్రామంలో గాంధీ జయంతి ని (అక్టోబర్ 2) పురస్కరించుకుని, గ్రామ ప్రత్యేక అధికారి తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ, ఏ.పి.ఎం.శకుంతల, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కార్యదర్శి లక్ష్మీ దుర్గ, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కారోబార్,అంగన్వాడి కార్యకర్తలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో మండల అధికారుల, మండల కాంగ్రెస్ నాయకుల, గ్రామ అభివృద్ధి కమిటీ, ఉపాధి హామీ కూలీల తో, మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంపై, నూతనంగా చేపట్టే అభివృద్ధి పనులపై, కూలీలకు కల్పించే పనులపై, బడ్జెట్ పై, ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్:**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. తెలుగు వారందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతి అందిచే పండుగ, మన సాంస్కృతి సాంప్రదాయాలు తెలిపే పండుగ, మన బతుకమ్మ పండుగ అన్నారు. 9రోజుల పాటు ఆటపాటలతో మహిళందరు ఊరు వాడ అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొనే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.



## జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామం లో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది

**అక్షర విజేత ధరూర్**

గ్రామ కార్యదర్శి వసంత్ ఆధ్వర్యంలో 155 వ గాంధీజీ జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వసంత్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు చెప్పారు జాతిపిత మహాత్మా గాంధీని నేటి యువత నేటి యువతరం స్ఫూర్తి తీసుకోవాలని వారు అన్నారు వారి ఆశయాలు కొనసాగిద్దామని ప్రతి ఒక్కరూ వారిని స్ఫూర్తిగ తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ అభ్యర్థి సురేష్,మహేష్, నర్సింహులు, కుంటెన్న, బువ్వన్న, ఆశ వర్కర్, తిమ్మప్ప, యువకులు తదితరులు పాల్గొన్నారు.ద



## పెద్ద శంకరంపేట లో ఘనంగా గాంధీ జయంతి...



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేటలో మహాత్మ గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రాములు, పేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగారెడ్డి, నాయకులు ఆర్ ఎన్ సంతోష్ కుమార్, రాజేష్, సత్యం, విట్టల్ రెడ్డి, రామచందర్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**అక్షర విజేత నందిపేట్ :**

మండలంలోని రాజ్ నగర్ దుబ్బ లో నివసిస్తున్న ఎర్రం నరేందర్ అలియాస్ నవీన్ (31) భార్య కూతురు.వున్నారు గతం లో రెండు సార్లు బ్రతుకు తెరువుకోసం దుబాయ్ వెళ్లి వచ్చాడు. మళ్ళీ వెళ్ళడానికి అప్పు చేసి డబ్బులు కట్టినాడు, వీసా రాకపోవడం తో మనస్థాపం గత నెల 29 ఆదివారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో గడ్డి మందు త్రాగగా, చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాదు కు తరలించారు. చికిత్స పొందుతు మంగళవారం రాత్రి నిముషాలకు మృతి చెందినట్లు తన భార్య ఎర్రం మౌనిక ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నం అని.ఎస్ ఐ హరి బాబు వివరించారు.



# దామారకుంట గ్రామాన్ని సందర్శించిన మర్కూక్ ఎస్సై ఓ.దామోదర్

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త ఉండాలి సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అక్షర విజేత గజ్వేల్:**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామారకుంట గ్రామాన్ని సందర్శించిన మర్కూక్ ఎస్సై ఓ.దామోదర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దామారకుంట గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అదేవిధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాలు,పేకాట గురించి తెలిసినచో స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపవలసిందిగా చెప్పారు.బీహార్,ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి యొక్క ఆధార్ కార్డులను సేకరించి పోలీస్ స్టేషన్లో సమర్పించాల్సిందిగా తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు ఓటిపి,ఇతర సమాచారం తెలుపకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు



తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

## ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**అక్షర విజేత ఖమ్మం :-**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావులు,శ్రేణులతో కలిసి గాంధీ చిత్రపటానికి మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .
అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ...గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. అహింసా, శాంతి తన ప్రధాన అస్త్రంగా ఆనాడు ప్రజల్లో చైతన్యం కల్పించి దేశవిదేశాల్లో తన గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. నేడు రాహుల్ గాంధీ కూడా గాంధీ మార్గంలో ప్రజల మధ్య ఐక్యత శాంతి నెలకల్పాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ, శాస్త్రి ల స్ఫూర్తి తో ముందుకు పోవాలని సూచించారు.అనంతరం గాంధీ చౌక్ ఉమెన్స్ కాలేజీ దగ్గర నుండి ర్యాలీ గా మహత్మా గాంధీ విగ్రహం వరకు నిర్వహించి అక్కడ జరిగిన కార్ర్యమంలో పాల్గొని, తరువాత మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా ఐ ఎన్ టి యు సి మహిళా కాంగ్రెస్, సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్,ఓబీసీ సెల్,మైనారిటీ సెల్ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు బి హె చు రబ్బాని,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాద్యక్షులు ఎండ్ వై పాషా , జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్,మైనారిటీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ బేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, మద్దినేని రమేష్ ,బోయిన వేణు, బచ్చలికూర నాగ, జెరిపోతుల అంజనీ కుమార్,నాయకులు గడ్డం వెంకటయ్య, నూకారపు





వేంకటేశ్వరరావు, సంపటం నరసింహరావు, జహీర్ భాయ్,మందపల్లి నాగమణి,చిత్రవరపు నారాయణమ్మ,గంధం సీతామహాలక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, తోట దమయంతి,మహమూద్, చంద్రిక, జ్యోతి, సుజాత, షేక్ పాషా, రజి,బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, భూక్యా సురేష్ నాయక్, కమతం రామక్రిష్ణ, కందుల శ్రీనివాస్, అక్కినేని పూర్ణచంద్రరావు, బడేమియా, జాని,కృష్ణయ్య,లాల్ సింగ్, పర్వత శ్రీనివాస్, ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విప్లవానికి బాటలు వేసిన బహదూర్ శాస్త్రిలాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళులు ఆర్పించిన.జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్..

**అక్షర విజేత గద్వాల్ టౌన్**
గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగి దేశభక్తి, నిజాయితీ,ప్రయోగాలు, పవిత్రత,సత్యం,ఆత్మాభిమానం ఉఛ్వాసనిశ్వాసలుగా జీవించినవాడు లాల్ బహుదూర్ శాస్త్రి అని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు..గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ స్మృతి వనం దగ్గర లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్నికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం ఎన్నో నూతన ప్రయోగాలను ఆయన ఆవిష్కరించారని,జవానులను,రైతులను సమానంగా భావించారని,ఒకరు యుద్ధక్షేత్రంలో ఉంటారు.ఇంకొకరు వ్యవసాయ క్షేత్రంలో ఉంటారు. జై జవాన్– జై కిసాన్ నినాదం తీసుకువచ్చినవారు లాల్ బహుదూర్ శాస్త్రి అని స్మరించుకుంటూ,వ్యవసాయ విప్లవానికి గ్రీన్ రెవల్యూషన్ కు బాటలు వేసింది కూడా ఈయనే. పంటకు ఎంత విలువ ఇచ్చారో.. పాడికి కూడా అంతే విలువ ఇచ్చారని. శ్వేతవిప్లవం తెచ్చిందే లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆయా మండల,గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు



## సి పి కార్యాలయములో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు.



**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన విభాగం భవనం ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా పాల్గొని జాతిపిత చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీకి నివాళులు అర్పించివారిలో డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్. ఐ లు, ఆర్. ఎస్. ఐ లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత్రి విజయభారతికి ముంబైకర్ల అభివాదాలు

**అక్షర విజేత మోర్తాడ్ :**
ఇటీవల హైదరాబాద్‌లో డాక్టర్ విజయభారతి తుదిశ్వాస విడిచిన విషయం విధితమే. ఆమె 1941లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మండలం రాజోలు మామిడికుదురులో జన్మించారు. వారి గ్రామం చుట్టూప్రక్కన ఉన్న పెద్దపట్నం గ్రామానికి చెందిన వ్యక్తిని తాను అంటూ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు వడ్డి సూర్యనారాయణ అన్నారు. బుధవారం సాయంత్రం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దాదర్లోని చైత్యభూమి వద్ద దివంగత విజయభారతికి నివాళి అర్పించారు. ఇకముందు ఆయన మాట్లాడుతూ విజయభారతి ఓయూ నుంచి తెలుగు సాహిత్యంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. తెలుగు సాహిత్యం, చరిత్ర, వివిధ సామాజిక అంశాలకు సంబంధించి 20కి పైగా పుస్తకాలు రాశారు. డాక్టర్ అంబేద్కర్ రాసిన అనేక ఆంగ్ల గ్రంథాలు రచనలను తెలుగు భాషలోకి అనువదించిన ఘనత ఆమెదే. పూలే – అంబేద్కర్ల జీవిత చరిత్రలను ప్రజల్లోకి తీసుకెళ్లారని సూర్యనారాయణ చరిత్రను వివరించారు. మరోనేత సంటి శంకర్ మహారాజ్ మాట్లాడుతూ గొప్ప సాహితీవేత్తగా, విశ్లేషకురాలుగా, తెలుగు సాహిత్య రంగానికి ఆమె చేసిన సేవలు ఎనలేనివని ఆయన అన్నారు. ఇందులో మహిళ కార్యకర్తలైన ఎస్. నల్లమ్మ, వైరామణి, కన్నగి ఆనంద్ లతోపాటు బి. సత్యనారాయణ, ఎన్.శరత్, వి. సత్యనారాయణ, జంగం లక్ష్మణ్, బిఎస్పి ముంబైనేత నాగ్ సేన్ మాలజీ, మూల్ నివాసి మాలజీ తదితర్లు పాల్గొని నివాళి అర్పించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన భీంగల్ పట్టణ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భీంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో సుమంగళి చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జె.జె. నర్సయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షులు నాగేంద్ర, వాకామహేష్, సురేష్,సతీష్, శ్యామ్ రాజ్, శ్రీను, దినేష్, నవీన్, సాయి, నరసయ్య, జిశన్,రంజిత్, మల్లేష్, విక్రమ్,బొర్రన్న, కలీం, దేవదాస్, రత్నం, శివప్రసాద్, కన్నా, అంజుమ్, ఆసిఫ్, ఖురేషి, పాషా, జుబేర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో

# రెచ్చి పోతున్న వీధికుక్కలు

**అక్షర విజేత గట్టు:**



జోగులాంబ గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామ పంచాయతి సేక్రెటరీకి విజ్ఞప్తి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైంది కావున దీనిని ఎంత తొందరగా అయితే అంత తొందరగా పరిష్కరించాలని అలాగే ఇలాంటి సంఘటనలు ముందు ముందు జరగకుండా చూడాలని గ్రామ సెక్రెటరీని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు కావున పైన ఉన్న ఫోటోలో ఎంత దారుణంగా కుక్కలు దాడి చేశావో చూశారుగా అదే విధంగా చిన్న పిల్లలని దాడి చేస్తే వారి పరిస్థితి ఏంటి పగలు పిల్లలు రోడ్లపై తిరుగుతుంటారు మరియు ఇప్పుడు దసరా సెలవులు కాబట్టి ఆడుకోవడానికి బయటికి వస్తారు మరియు నిన్న ఆ కుక్క చాలా కుక్కలని కరిచింది పశువుల పై కూడా దాడి చేసింది వేరే కుక్కలు కూడా కరిచే ప్రమాదాలు ఉన్నాయి పిల్లలు మరియు పెద్దలు రైతులు జాగ్రత్తలో ఉండాలి మరియు గ్రామ సెక్రెటరీ దీనిపై తొందరగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు రైతులు కోరుతున్నారు.

## అలంపూర్ మార్కెట్ యార్డ్ నందు

# మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**అక్షరవిజేత అయిజ:**
అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మార్కెట్ యార్డు ప్రాంగణంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి ఉప్పరి దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శనగపల్లి రుక్మానందరెడ్డి మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీకాంత్ మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తల

# కుటుంబానికి రెండు లక్షల చెక్కును అందజేత



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పరిధిలోని మారమునగాల వన్ గ్రామంలో గొల్ల వెంకట్రాముడు చనిపోవడం జరిగినది వారి భార్య లక్ష్మీదేవమ్మ కు బిఆర్ఎస్ పార్టీ తరఫున రెండు లక్షల చెక్కును అందించడం జరిగింది ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను ఆదుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని టీఆర్ఎస్ పార్టీకి 60లక్షల మంది సభ్యత్వం ఉండడం గర్వకారణం దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి కూడా ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం లేదని 60లక్షల మంది కార్యకర్తలను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొన్న వెలువడిన డీఎస్సీ ఫలితాలు

## - పి.ఏ.సి.ఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శివకుమార్ సన్మానం కార్యక్రమం





**అక్షర విజేత గట్టు:**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చిన్న బసవరాజు స్వామి ఆర్.ఎం.పి డాక్టర్ కుమారుడు శివకుమార్ టీచర్ జాబ్ కు సెలెక్ట్ అవడం జరిగింది కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు చదువుకున్న గొప్పతనాన్ని గుర్తించి తల్లిదండ్రులు ఇద్దరు మంచి విద్యా విధానాన్ని అవలంబించడం వల్ల పట్టుదలతో విద్యను అభ్యసించడం గురువుల ఆశీర్వాదం ప్రోత్సాహం అందరి సమిష్టి కృషి వల్ల ఇది సాధ్యమైందని విద్యా నేర్పిన గురువర్యులకు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు గట్టు మండలంలో విద్య పట్ల ప్రతి ఒక్కరికి ముఖ్యంగా యువతకు సాధించాలని పట్టుదల పెరిగిందని విద్యార్థుల పట్ల గురువర్యులు విశేషంగా వారి పట్ల కృషి చేయడం వారిని ప్రోత్సహించడం విద్యార్థులందరూ మంచి మార్గాల్లో నడిచేటట్లు బోధించడం ఆ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవడం అందుకు ప్రధాన కారణం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి జి.మోహన్ గౌడు జి బజారి గద్వాల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలిబంచి రాజప్ప సంతోష్ జి.కృష్ణ పుగ్యాల తిమ్మయ్య గోవిందు సుదర్శన్ రెడ్డి పెట్రోల్ నాగయ్య ఆంజనేయులు మాభాష కంగారు తిమ్మప్ప రంగస్వామి లింగాల కృష్ణ చిట్టయ్య హెూటల్ శివ సోంపురం తిమ్మప్ప పుగ్యాల వెంకటేష్ గంగిమాన్ దొడ్డి వెంకటన్న వడ్డే వీరన్న పుగ్యాల ఓబులన్న పుగ్యాల పరశురాముడు బోజ్జయ్య దస్తగిరి భాష కడియాల నాగేష్ పుగ్యాల నర్సింలు పుగ్యాల ప్రవీణ్ పుగ్యాల బుడ్డ పరశురాముడు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాల నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు





**అక్షర విజేత అయిజ**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాల నందు పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్ ఆధ్వర్యంలో నేడు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది కరస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ ఎంగిలి పూల బతుకమ్మ మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది తెలంగాణలో దీన్ని పెత్తర్ల అమావాస్య అని కూడా అంటారు నువ్వులు బియ్యంపిండి నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు సప్పిడి పప్పు బెల్లం అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు ముద్దపప్పు బతుకమ్మ ముద్దపప్పు పాలు బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు నానే బియ్యం బతుకమ్మ నానేసిన బియ్యం పాలు బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు అట్ల బతుకమ్మ అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు అలిగిన బతుకమ్మ ఈరోజు ఆశ్వయుజ పంచమి నైవేద్యమేమి సమర్పించరు వేపకాయల బతుకమ్మ బియ్యంపిండిని బాగా వేయించి వేప పండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు వెన్నముద్దల బతుకమ్మ నువ్వులు వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు సద్దుల బతుకమ్మ ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు అదేవిధంగా విద్యార్థులకు అక్టోబర్ 2నుండి అక్టోబర్ 14వరకు దసరా సెలవులు ఉంటాయి వర్షాలు ఎక్కువగా పడటం వల్ల చెరువులు వాగులు కుంటలు నీటితో నిండి ఉంటాయి కాబట్టి ఎక్కడికి వెళ్లకుండ మీ కుటుంబ సభ్యులతో కలిసి ఈ దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్లాస్పూర్ గ్రామంలో గ్రామ సభ



**అక్షర విజేత అయిజ:**



అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని ఎక్లాస్పురం గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి వ్యవసాయ రైతు పశువుల కొట్టము మరియు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలి అని స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ గ్రామంలోని శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు పరిశుభ్రత గురించి గ్రామ స్పెషల్ ఆఫీసర్ వార్డుల లో పర్యటించారు సమస్యలను పరిశీలించారు రోడ్లు మురికి కాలువలు కావాలని కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు రైతులు స్పెషల్ ఆఫీసర్ కు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్రాములు ఆశావర్కర్స్ విజయశాంతి నాగరత్నమ్మ గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత ఖమ్మం :-**
మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ నేర్పిన అహింస సిద్ధాంతంతో మనమందరం ముందుకు వెళ్లాలని దురదృష్టవశాత్తు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు అహింసను మరిచిపోయి హింస మార్గంలో ప్రయాణిస్తూ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని కావున ప్రతి ఒక్కరూ మాత్మ గాంధీ ప్రపంచానికి చాటిన అహింసను పాటించి సుఖశాంతులతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , కార్యవర్గం సభ్యులు మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , ఎడమ కంటి రామారావు , కూరా శ్రీనివాస్ , బూర్లె పుల్లారావు , విన్నమూరి , వెంకట సుబ్బారావు , గెల్లా కృష్ణవేణి , కొడుమూరు జగన్నాధం , కాజా వెంకటేశ్వరరావు , ఎర్రం రామకృష్ణ , కొదుమూరి భద్రయ్య , బుర్లె లక్ష్మీనారాయణ , నకరికంటి సతీష్ , కుమ్మరకుంట్ల శ్రీనివాస్ , నాళ్ళ సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు .

## కార్మికుల సేవలు మరువలేనివి

## నగర మేయర్ నీతూకిరణ్




**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించిన కార్మికులకు, చెత్త వాహనాలు నడిపే డ్రైవర్స్, శానిటేషన్ పర్యవేక్షకులకు ప్రశంసా పత్రాలను నగర ఎమ్మెల్యే తో కలిసి అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అందించే సేవలు ఎంతో విలువైనయని నగర ప్రజల ప్రజారోగ్యం దృశ్య ఉదయాన్నే మేల్కొని స్వచ్ఛ నిజామాబాద్ నగరంగా తీర్చిదిద్దడానికి ఏంటో కృషి చేస్తున్నారని విలువైన సేవలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరందం, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ , అదనపు కమిషనర్ శంకర్,ఇంజనీర్లు పారిశుద్ధ్య పర్యవేక్షకులు కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో

# గాంధీ జయంతి వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జాతిపిత మహాత్మాగాంధీ జి 155 వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ పూలమాలవేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా డా.ప్రతిమారాజ్ మాట్లాడుతూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలకు తమను తాము పునఃసమీక్షించుకోవడానికి మహాత్ముడి జయంతి ఓ సందర్భంగా ఆమె అభివర్ణించారు. మహాత్ముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధన్ని ప్రభుత్వాలు

# అమలుచేసి బాపూజీకి బహుమతిగా ఇవ్వాలి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు అనంతరం గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మా విగ్రహానికి బిజెపి శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం, అహింస వాదంతో భారతదేశనికి స్వాతంత్రం తెచ్చిన మన జాతిపిత మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని ఆయన జీవన విధానం యావత్ భారత్ కి మార్గదర్శనం అన్నారు.. స్వరాజ్యం సిద్ధించి ఏడు వసంతాలు పూర్తి అవుతున్న ఆ మహనీయుడు కలలు కన్న స్వరాజ్యం మనం సాధించలేకపోయాం అనేది వాస్తవం అన్నారు. మహాత్మా జీవిత చరిత్ర, ఆయన బోధించిన సూక్తులు మరిచి నేటి సమాజం నరరూప రాక్షసులుగా మారిన వైనం మనం చూస్తున్నామన్నారు. యువత మారకద్రవ్యల మత్తులో చిందులేస్తుందని ఆనాడు గాంధీ అర్ధరాత్రి ఆడబిడ్డ ఒంటరిగా నిర్భయంగా తిరిగినప్పుడు నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అన్నారని కానీ నాడు పట్టపగలు ఆడబిడ్డలకు రక్షనే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు చిన్న పిల్లల దగ్గరినుండి పండు ముసలమ్మా వరకు నేటి సమాజంలో అఘాత్యాలు జరుగుతున్నాయన్నారు . చిన్న, చిన్న తాగదాలతో అన్న తమ్ములు,చెడు వ్యాసనాలకు బానిసలై తల్లితండ్రులను కొడుకులు, పిల్లలను తల్లితండ్రులు చంపుకునే దౌర్భాగ్యమైన స్థితిలో నేటి సమాజం చేరుకోవడం నిజంగా యావత్ సమాజం తలదించుకునే పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వాలు ఏవైనా కఠిన నిర్ణయాలు తీసుకోని విటన్నిటికీ కారణం అవుతున్న మధ్యపాన నిషేధం విధించాలని ప్రభుత్వలను డిమాండ్ చేసారు

## పోలీస్ శాఖ ఆద్వర్యంలో

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :**

నిజామాబాద్ పోలీసు కమీషనరేటు కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవార్ ఆదేశానుసారం అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శంకర్ నాయక్ మహాత్మాగాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్) మాట్లాడుతూ గాంధీజి అనుసరించిన అహింస, సత్యాగ్రహం, ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. కులం, మతం, లింగ విభేదాలను పట్టించుకోకుండా అంతా సర్వసమానులేనని ఆయన బోధించారు. మహత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని, పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్, రిజర్వు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ , పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది హాజరయ్యారు.

## డి.ఐ.జి జోన్ 2 కార్యాలయంలో

## మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని డి.ఐ.జి జోన్ 2 కార్యాలయంలో మేనేజర్ టి.రాజప్రసాద్ ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ

# జయంతి శుభాకాంక్షలు





**అక్షర విజేత మహేశ్వరం**

ఆ మహనీయునికి మాజీ జడ్పిటిసి లు బొక్క జంగారెడ్డి, ఏనుగు. జంగారెడ్డి,ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించరు, కందుకూరు మండల్ కేంద్రం లో బొక్క జంగారెడ్డి, ఎనుగు జంగారెడ్డి,ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి స్వీట్లు పంచి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూస్వాతంత్ర్య సమరానికి వెన్నెముకై జాతి ప్రజలను ఏకం చేసిన అహింసావాది.. దేశ ఆత్మ గౌరవాన్ని త్రివర్ణ పతాకంపై రెపరెపలాడించిన మన జాతిపిత మహాత్మ గాంధీ, జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ.. అంజలి ఘటిస్తున్నాం..బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, తెల్లదొరలను శాంతి అనే ఆయుధంతో తరిమి కొట్టేందుకు ఎన్ని అవమానాలు ఎదురైనా పోరాటాలు చేస్తూ వాటన్నింటినీ అధిగమించి....! అహింస మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించారు మహాత్ముడు.గాంధీ జయంతి సందర్భంగా మహానేతకు ఘన నివాళి ఈ కార్యక్రమం లో సరికొండ పాండు, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సౌడపు వెంకటేష్ గౌడ్,చిర్ర సాయిలు,గుండ్ర సుధాకర్ రెడ్డి,కోలన్ విగ్నేశ్వర రెడ్డి, సరికొండ జగన్, సూరసాని రాంరెడ్డి,ఎగ్గిడి జగదీశ్,కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అనేగోని పాండు గౌడ్,మంద సాయిలు,వరికుప్పల బాబు,రూప్ల నాయక్,నిమ్మ రాజశేఖర్ రెడ్డి,నవీన్, వంశీ, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్,ఎడ్ల నర్సింహా, కందడి శ్రీశైలం,జగన్ రెడ్డి, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొనరు,మహమ్మద్ అఫ్జల్ బేగ్కందుకూరు మండల్ కోఆర్డినేటర్,

# మహాత్మ గాంధీ సేవలు మరువ లేనివి






## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి గాంధీచౌక్లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని, స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మానాల మోహన్ రెడ్డి అన్నారు.మహాత్మ గాంధీ చూపిన మార్గం శాంతి అహింస అనేవి ప్రజలను ఎన్నటికీ తప్పుదోవ పట్టించకుండా చూసే గొప్ప మార్గ నిర్దేశాలని ఆయన అన్నారు .కానీ ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ ని తక్కువ చేసే విధంగా కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీ ని తక్కువ చేసి గాంధీని చంపిన గాడ్సేను గొప్ప వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దానిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన వ్యక్తి మాహత్మ గాంధీ అని గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చిన వ్యక్తి అని ఆయన మార్గంలోనే రాజీవ్ గాంధీ కూడా గ్రామాలకు స్వేచ్ఛను ఇచ్చి గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించిన వ్యక్తి అని కావున వారి ఆలోచనలను ఆశయాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని దేశం ఆర్థికంగా బలపడుతూ ముందుకు వెళ్లడానికి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని వారిద్దరి సేవలు ఎన్నటికీ మరువలేనివని మరొకసారి మహాత్మా గాంధీ కి లాల్ బహుదూర్ శాస్త్రి గారికి మానాల మోహన్ రెడ్డి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్,జిల్లా ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సేవల అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ,మాజి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, కోనేరు విజయలక్ష్మి,కోర్వ రాజేందర్, క్రైసర్, నరేంద్ర సింగ్, ప్రమోద్ లవంగ తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ రాకతో మారిన ప్రభుత్వాస్పత్రి రూపురేఖలు

**అక్షర విజేత మహేశ్వరం**

4 ఏళ్లు అయినా ఆపరేషన్లకు నోచుకోని 50పడకల దవాఖానా

నెల క్రితం సిహెచ్ సి ని సందర్శించి సదుపాయాలకు కిచ్చెన్న హామీ

వెంటనే విడతల వారీగా వైద్య సదుపాయాలు కల్పిస్తున్న కేఎల్ఆర్ ,ట్రస్ట్.

వైద్య సిబ్బంది - సదుపాయాలు కల్పించటంతో పెరిగిన రోగుల సంఖ్య,తంలో జ్వరం వచ్చినా, ఏ వైద్య సదుపాయమైనా... డబ్బు ఖర్చు చేసి హైదరాబాద్ నగరానికి వెళ్లాలి. పేరుకే 4ఏళ్లుగా 50 పడకల ఆసుపత్రి... కానీ డాక్టర్లు లేరు.. సదుపాయాలు లేవు. ఇదీ నాటి పాలకుల నిర్లక్ష్యం. మహేశ్వరం నియోజకవర్గానికి అనూహ్యంగా వచ్చి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు కేఎల్ఆర్. ఎన్నికల అయిపోయి 10 నెలలు అయినా.. ప్రతీరోజు నియోజకవర్గ ప్రజల సేవలకే అంకితం అయ్యారు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు,ను ఒప్పించి డాక్టర్లు, వైద్య సిబ్బందిని రప్పించారు. కానీ సదుపాయాలు లేవు.ఎక్కడ ఏ సమస్య వచ్చినా.. వెంటనే స్పందించే కిచ్చెన్న... నెల క్రితం మహేశ్వరం ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. కావాల్సిన సిబ్బంది ఉన్నారు కానీ సదుపాయాలు లేవని డాక్టర్ సిద్దికీ లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందికి ఆస్పత్రికి కావాల్సిన వైద్య పరికరాలు కె ఎల్ ఆర్,ట్రస్టు ద్వారా అందించాలని ఆదేశించారు. దీంతో శస్త్ర చికిత్స విభాగానికి అవసరమైన ఏర్పాట్లు



చేయగా.. మిగతా వాటిని విడతల వారీగా అందిస్తామని కేఎల్ఆర్ ట్రస్టు చెప్పింది. ఏళ్లు అధికారంలో ఉండి... పదవులను అడ్డం పెట్టుకుని అడ్డం దోచుకునే దొంగలు ఉన్న ఈకాలంలో... సొంత నిధులు పెట్టి నిరంతరం ప్రజా సేవకే అంకితమైన.. నిజమైన నాయకుడే కే ఎల్ ఆర్ , అని రోగులు, మహేశ్వరం ప్రజలు. అంటున్నారు.

# హరీష్ రావు, రకుల్ రావు(కేటీఆర్)లను వెంటనే శిక్షించాలి..

## -ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

గత మూడు రోజులు క్రితం శ్రీమతి అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ కు జరిగిన అవమానం తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తూ అసభ్యకరంగా పోస్ట్ చేసిన వారిపై కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు మీద బుధవారం మడికొండ పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పిటిషన్ అందజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ ఎమ్మెల్యే **మాట్లాడుతూ:-**

ఒక మహిళ ప్రజా ప్రతినిధి ఇలా ట్రోల్ చేసే వారిని ప్రోత్సహిస్తూన్న బుద్ధిలేని దదమ్మలు హరీశ్ రావు, రకుల్ రావు (కేటీఆర్ ) లను వెంటనే కఠినంగా **శిక్షించాలన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...**

కొండా సురేఖపై ట్రోలింగ్ జరగడంపై హరీశ్ రావు ఒక ట్వీట్ పెట్టి వదిలేయడం కాదని, వారే స్వయంగా పోస్ట్ పెట్టిన వారినీ తీస్కొని వచ్చి పోలీస్ వారి అప్పచెప్పి క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు,అలాగే గతంలో మంత్రి సీతక్క పై పొన్నం ప్రభాకర్ పై కూడా టిఆర్ఎస్ మీడియా తప్పుడు పూతల పూసింది అయినా వేరే ఆగడాలు మితిమరుపుతున్న సందర్భంగా వీరిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారిని దుమ్ము దులుపుతారని బహిరంగంగా హెచ్చరించారు.బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత మీ పార్టీ సోషల్ మీడియా కోసం చాలామందిని నియమించుకొని తప్పుడు పోస్టులు పెడుతున్నారని, ఇలాంటి తప్పుడు రాతలు, వెకిలి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మహిళా నాయకులను కించపరిచే ప్రయత్నం చేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని కేటీఆర్, హరీష్ ను ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు ప్రకటన లో హెచ్చరించారు.ఈ పిటిషన్ అందజేసే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్య సమస్యలతో మహిళ మృతి



**అక్షర విజేత,నిజామాబాద్ క్రైం :**

నగరంలోని పద్మనగర్ రోడ్ నెంబర్ 1కు చెందిన కట్ట లలిత(53) కడుపు నొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధలు భరించలేక పురుగుల మందు సేవించగా చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందినట్లు 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 27న లలిత తన ఇంట్లో బాత్రూంలో పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రి లో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి అన్న తిరుపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు , ఒక కొడుకు ఉన్నారు.

# మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



**అక్షర విజేత నర్సంపేట**

నర్సంపేట పట్టణం లో గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య కౌన్సిలర్ ఎలకాంటి విజయ్ పాల్గొని మాట్లాడుతూభారతదేశాన్ని 150 సంవత్సరాలకు పైగా పరిపాలించిన బ్రిటిష్ వారిని సత్యం అహింస సత్యాగ్రహం అనే నినాదాలతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వతంత్రం తీసుకొచ్చిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.మహాత్మా గాంధీ చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ప్రపంచం భారతదేశాన్ని శాంతియుత దేశంగా చూడడానికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా విధానమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్, రజనీ భారతి కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మసూద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ సీనియర్ నాయకులు బాబురావు మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి నాడెం నాగేశ్ దూడల సాంబయ్య బీరం భాస్కర్ రెడ్డి అప్పల శ్రీకాంత్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు




**అక్షర విజేత, నందిపేట్ :**

నందిపేట్ మండలంలోని నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మను రంగు రంగుల పూలతో పేర్చి గౌరమ్మను ఉంచారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటరు తెలంగాణ వాసులు. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగఅని . విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతోవచ్చి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపల్ రవి కిరణ్,అఖిల, ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.

# నర్స నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన అందెల శ్రీరాములు యాదవ్







**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండల్ లోని గంగారం తండా లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సహకార బ్యాంకు డైరెక్టర్ మునావత్ నార్య నాయక్,కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు,నార్య నాయక్, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదవశాత్తు కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు పాండు నాయక్, శ్రీరాములు,పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రావణ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మునావత్ రమేష్, దస్రు నాయక్, సిరిగిరిపురం సర్పంచ్ కాసుల సురేష్, మునావత్ గోపాల్, మునావత్ దేవేందర్, రవీందర్ నాయక్, సిరిగిరిపురం సర్పంచ్ కాసుల సురేష్, బీజేవైఎం నాయకులు మల్లేష్ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ బిక్ష పెట్టిన హన్మంతరావుపై విమర్శలా...?

- ప్రతాప్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మటాష్...!
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూం కుంట నర్సారెడ్డి
- కెసిఆర్ సమయం ఇవ్వకపోవడంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ వాయిదా



**అక్షర విజేత గజ్వేల్:**

రాజకీయ బిక్ష పెట్టిన మైనం పల్లి హన్మం త రావును మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించడం సిగ్గుచేటని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూం కుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన అప్పటి డిసిసిబి చైర్మన్ ఎలక్షన్ రెడ్డిని కాదని 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతాప్ రెడ్డికి టిడిపి టికెట్ ఇప్పించిన ఘనత మైనంపల్లికి దక్కుతుందని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న రాజకీయ గురువు హన్మం త రావును విమర్శించడానికి మనసెలా వచ్చిందని నిలదీశారు. మైనంపల్లిని అడ్డుకుంటామని పేర్కొంటున్న ప్రతాప్ రెడ్డికి దమ్ముంటే రావాలని, అక్కడే చూసుకుందామని సవాల్ విసిరారు. గజ్వేల్ నియోజకవర్గానికి రూ 170 కోట్లు మంజూరయ్యాయని తప్పుదోవ పట్టిస్తున్న ప్రతాప్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి, ఫైనాన్షియల్ సాంక్షన్ చూపించాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రొసీడింగ్ తో మభ్యపెట్టగా, గత ప్రభుత్వంలో ఇలాంటి ప్రొసీడింగులు ఇచ్చి తప్పుదోవ పట్టించినట్లు ఎద్దేవా చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాల్సిన అప్పటి సీఎం కేసీఆర్ అవేమీ పట్టించుకోలేదని స్పష్టం చేశారు. నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించక పోవడంతో బాధితులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ రేకుల షెడ్లలో నివాసముంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతాపరెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, అందుకుగాను టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పరిస్థితిని గుర్తు చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో 806 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు సిద్ధంగా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగా నిరుపేద కుటుంబాలకు ఇవ్వలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మామ కేసీఆర్, అల్లుడు హరీష్ ల మధ్య తగువు పెట్టే ప్రయత్నం చేసిన సంఘటన గజ్వేల్ ప్రజలకు తెలిసిందేనని, అప్పుడే ప్రతాప్ రెడ్డి నీచ సంస్కృతిని ప్రజలు అర్థం చేసుకొని తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మోహన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ పట్టణంలో బుధవారం మహాత్మా గాంధీ 155 వ జయంతి పురస్కరించుకొని స్థానిక కోర్టు వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అహింస మార్గం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ బోధనలు అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, తేరాల రాజు, గంగిశెట్టి ఉమేష్, బుస్స నితీష్, ఉప్పల చంద్రశేఖర్, బుస్స సిద్దేశ్వర్, ఉప్పల కృష్ణమూర్తి, హనుమన్ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, సిద్ధి రామచంద్రం, గంగ రమేష్, కాశీనాథ్, బేల్దే శంకర్, నంగునూరు సత్యనారాయణ, బండ శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ, పడకంటి రవి తదితరులు పాల్గొన్నారు.





## స్నేహ సొసైటీలో గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**

నగరంలోని మారుతినగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ విఠల్ రావు ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ప్రధానభూమిక పోశించి అహింస మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహాత్ముడు గాంధీ అని అన్నారు. అలాగే భారతదేశ రెండవ ప్రధానమంత్రి అయిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని కూడా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. మహానుభావుల పుట్టిన రోజుల నాడే నా జన్మదిన వేడుకలు దివ్యాంగుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విఠల్ రావు కేక్ కట్ చేసి దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రమణరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధుసుదన్ రావు, తెలంగాణ శంకర్, అమరేందర్ రావు, శేఖర్ రాజు, జీవన్ రావు, అంజయ్య, మనోహర్ రావు, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ పాల్ రాజేశ్వరి, మానసిక వికలాంగ, అంధ విద్యార్థులు, సిబ్బంది తదితరులున్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండల కేంద్రంలో బ్లాక్ ఆఫీస్ వద్ద బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి,రాజీవ్ గాంధీ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు ఆదిరెడ్డి,వీరబత్తిని ప్రసాద్,రాజేశ్వర్ రెడ్డి,రఘుబాబు, నల్లపు మల్లేశం,శ్రీనివాస్,వంశీధర్, శ్రీనివాస్,మారుతీ, ఇమామ్ పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో ఎంగలిపువ్వు బతుకమ్మ సంబరాలు



**అక్షరవిజేత,దేవరకొండ**

వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు వాసవి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు లకుమారపు మల్లయ్య ఉప్పల శ్రీనివాసులు నీలా అశోక్ సముద్రాల చంద్రశేఖర్ కర్ణాటి కృష్ణయ్య కర్ణాటి పురుషోతమ్ షీలా ధర్మయ్య గోవిందు కొండయ్య తీగల శ్రీదేవి ఆలంపల్లి పద్మ బెజవాడ దివ్య ఆలంపల్లి పార్వతమ్మ బెజవాడ మల్లేశ్వరి నీలా స్వప్న శిలా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## శివగంగ రాజరాజేశ్వరి దేవాలయం ఆవరణలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు



**అక్షరవిజేత మహేశ్వరం**

మహేశ్వర శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లే కుమార్,

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేభూపాల్ రెడ్డీ



**అక్షర విజేత,నారాయణఖేడ్:**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాత్మ గాంధీ జాతి కోసం పోరాడిన త్యాగం మర్చిపోలేనటువంటిది అన్నారు. ఏదైనా సాధించాలంటే హహింస తోనే ఆయన మార్గంలోనె ప్రయాణించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్కొండ, కౌన్సిలర్లు అభిషేక్ షట్కర్, విఠల్, కోఆప్షన్ సభ్యులు లయక్, మాజీ సర్పంచ్ లు దత్తు, సామేల్, నాయకులు రాములు, ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన పోచమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14,000 రూపాయల చెక్కు ను బుదవారం లబ్ధిదారునికి అందజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ..... నిరుపేదల కోసం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కౌన్సిలర్లు అభిషేక్ షట్కర్, విటల్, మనూరు మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్,బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ కృష్ణ,నాయకులు రాములు,సురేష్ తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులరా..!తస్మాత్ జాగ్రత్త -గంజాయి మత్తులో యువత

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

బుధవారం రోజున మధ్యాహ్నం 1:20 నిమిషాల సమయంలో ప్రకాష్ రెడ్డి పేట ఏరియాలో సుబేదారి ఎస్సైరామారావు తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక స్కూటీ మీద రాపోలు సాయికుమార్ , స్నేహ నగర్, హనుమకొండ అను యువకుడు డిగ్రీ చదువుతూజలసాలకు, వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో తన స్కూటీ డిక్కీలో 230 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారు.

### మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి కీర్తిశేషులు కిష్ట రెడ్డి మాజీ ఎమ్మెల్యే

## జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరులు







**అక్షర విజేత,నారాయణఖేడ్ :**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసం పి కె అర్ గ్రౌండ్ లో బుధవారం మహాత్మా గాంధీ , బహుదూర్ శాస్త్రి , పట్లోళ్ల కిష్టారెడ్డి కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే జయంతి కార్యక్రమంలో ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పి కె అర్ ట్రస్ట్ , లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న పట్టోళ్ల కిష్టరెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని బైపాస్ దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది . ఎమ్మెల్యే స్వగృహం పక్కల పి కె అర్ గట్టు గ్రౌండ్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కిష్టారెడ్డి జన్మదిన సందర్భంగా మహా రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన మీద ఉన్న అభిమానంతో భారీ ఎత్తున రక్తదానం ఇచ్చి ఆయన మీద ఉన్న ప్రేమను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్,రాజేష్, వివేకానంద ,హనుమాన్త్రడ్లు,మాజిద్,రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు,మరియు తహేర్,రమేష్ చౌహాన్,వినోద్ పాటిల్, మధుసూదన్,శంకర్ ముదిరాజ్, సంగమేశ్వెర్ సెట్, నారా గౌడ్,శంకర్ ముదిరాజ్,అశోక్ రెడ్డి,సంతు సెట్,సంజీవ్ పాటిల్,ముంతాజ్ సెట్,బాబూరావు పాటిల్,జైపాల్ రెడ్డి, రాం కిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్బెందలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఎమ్మెల్యే









**అక్షర విజేత,నారాయణఖేడ్:**

సంగారెడ్డి జిల్లా ఖేఢ్ మండల పరిధిలోని అబ్బెంద గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి , ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ , పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసీసీ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, కలిసి ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ...ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వతంత్రం సాధించిన నాయకులలో అగ్రగన్యుడు ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు సహాయ నిరాకరణ అతని ఆయుధాలు ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం స్వతంత్ర పోరాటంలో ముఖ్యమైన చివరి ఘట్టాలు అలాంటి ఎన్నో ఉద్యమాలు చేసి మన దేశానికి స్వతంత్రం వచ్చేలా తనవంతు ఎంతగానో కృషి చేసిన గాంధీ గారిని మన ముందు తరం గొప్పలు తెలిసే విధంగా చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, మున్సిపల్ వైఫ్ చైర్మన్ దారం శంకర్ సెట్, పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి ,ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, ఖేడ్ సాయిలు పటేల్, సాయిలు, నెహ్రు నాయక్, నారాయణాఖేడ్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, రాజేష్,మాజీ ఎంపీపీ జులనాయక్,శంకర్ గౌడ్,కలయ్య స్వామి, మాల్ శెట్టి, శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ జగ్గు , మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్,జైరాజ్,గుత్తి రమేష్,గ్రామం పెద్దలు మరియు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మామిడి తోటలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

కొంగర గ్రామంలో మామిడితోటలో ఒక వ్యక్తి బుధవారం ఆత్మహత్యా చేసుకోవడం జరిగింది. ఆదిభట్ల పోలీసుల వివరాల ప్రకారం ప్రవీణ్‌కుమార్ 20 సంవత్సరాలు తన రెండవ సోదరుడుతో కలసి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. నాలుగు రోజుల క్రితం అతని సోదరుడు ప్రేమ్ కుమార్ సెల్‌ఫోన్ గురించి గొడవ పడ్డాడు. ఆపై ప్రేమ్ కుమార్ వెళ్లి కొంగర లోని ఒక మామిడి తోట వద్ద క్లాత్ బెల్ట్ సహాయంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న అతని సోదరుడు పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు తెలియజేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.



# మీడియా విచక్షణ కోల్పోయిందా?..

# మంత్రి సురేఖ వ్యాఖ్యల ప్రసారంపై విమర్శలు

- కూల్చివేతల వ్యతిరేకతను దారి మళ్లించేందుకు డైవర్షన్ పాలిట్రిక్స్
- మూసీ డైవర్షన్ కోసం.. రేవంత్ రాంగ్ డైరెక్షన్
- సభ్యత మరిచి మంత్రి సురేఖ దిగజారుడు భాష
- గాంధీ జయంతిన.. గాంధీభవన్ వద్ద దుర్మార్గం
- రాజకీయ దురుద్దేశంతో సినీ తారలపై బురద
- వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ శీలహననం
- ఎఫ్‌టీఎల్‌ను దాటి పొర్లిన రాజకీయ మురుగు
- నీళ్ల శుద్ధి తర్వాత.. ముందు నోళ్ల శుద్ధి జరగాలె
- సురేఖ తీరుపై దేశవ్యాప్తంగా విమర్శల వెల్లువ
- పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల ఖండన

పిచ్చాసుపత్రికి పంపాలన్న అక్కినేని అభిమాలు



అక్టోబర్ 2 గాంధీ జయంతి..! ఒక మహిళ అర్ధరాత్రి స్వేచ్ఛగా నడిరోడ్డుపై నడిచిన రోజే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు.. అని ప్రవచించిన బాపూజీ పుట్టిన రోజే ఒక మహిళ పట్ల సాటి మహిళే దారుణంగా వ్యవహరించింది. నిత్యం గాంధీ పేరు స్మరించే పార్టీ నుంచి బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ, సాటి మహిళ అయిన సినీనటి సమంతను నడిరోడ్డుకీడ్చి అవమానించింది. నిన్న బతుకమ్మ పండుగకు ఆరంభం! ఒక ఆడబిడ్డను మిగతా ఆడబిడ్డలంతా ఆదరంగా గౌరమ్మగా గౌరవించుకునే ఎంగిలి పూల బతుకమ్మ రోజే మంత్రి కొండా సురేఖ, ప్రముఖ సినీ నటి సమంతను ఎంగిలి మాటలతో కించపరిచింది. అనుచిత ఆరోపణలకు దిగి వ్యక్తిత్వ హననానికి పాల్పడింది. మహిళై ఉండీ, మంత్రిగా ఉండీ.. సభ్యత, సంస్కారాన్ని మరిచి కొండా సురేఖ సాటి మహిళలపై హీనమైన వ్యాఖ్యలు చేశారు. స్థాయిని, హోదాను మరిచి దిగజారుడు భాష వాడారు. రాజకీయ దురుద్దేశంతో సినీ ప్రముఖులను, వారి వ్యక్తిగత జీవితాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సినీ తార సమంతపై సాటి మహిళగా చేయకూడని వ్యాఖ్యలు చేశారు. అవసరం లేకపోయినా వారి వ్యక్తిగత జీవిత అంశాలను ప్రస్తావించి శీలహననానికి పూనుకున్నారు. గాంధీజయంతి రోజున గాంధీభవన్ వేదికగా మంత్రి వాడిన జుగుప్సాకర భాషపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులతోపాటు పౌరసమాజం, కొండా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి. రెండురోజుల క్రితం ఎవరో సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే గగ్గోలు పెట్టారు సురేఖ. మహిళలను కించపరుస్తారా.. అంటూ నానాయాగీ చేశారు. బీఆర్ఎస్ నేతలు సైతం ఆమెపై సానుభూతి చూపుతూ ఆ పోస్టును తప్పుపట్టారు. అలాంటిది సాటి మహిళలపై ఆమె స్వయంగా రాయలేని, చెప్పలేని భాషలో వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆమె ఒక్కరే మహిళ అన్నట్టు.. అటు నాగార్జున కుటుంబంలోకానీ, ఇటు కేటీఆర్ కుటుంబంలో మహిళలే లేనట్టు అత్యంత హీనంగా ఆమె మాట్లాడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మూసీపాలైన రేవంత్ సర్కారు పరువు**

కొండా సురేఖ వ్యాఖ్యలతో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పోయింది. ఇప్పటికే మూసీ కూల్చివేతలతో జాతీయస్థాయిలో అపఖ్యాతిని మూటగట్టుకున్న రేవంత్ సర్కార్.. సురేఖ వ్యాఖ్యలు మరింత పరువును పోగొట్టుకున్నది. పదేండ్లు హుందాగా నడిచిన తెలంగాణ రాజకీయాల్లో.. గత పదినెలలుగా అభ్యంతరకర వ్యాఖ్యలు, జుగుప్సాకర భాష నిత్యకృత్యమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల నోటినుంచే అసహ్యకర వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. చట్టసభల్లోనూ చవకబారు మాటలు వినిపించాయి. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో రౌడీమూకల దాడుల సంస్కృతి, రాజకీయ హింస మొదలైంది. ప్రజాజీవితంలో ఉండీ, ప్రభుత్వ వైఫల్యాలను ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్, కేటీఆర్ తదితర నేతలే లక్ష్యంగా ఈ వ్యక్తిగత దాడులు ప్రధానంగా కొనసాగాయి. వాటిలో మరీ దిగజారుడుగా కొండా సురేఖ వ్యాఖ్యలున్నాయి. మంత్రి వ్యాఖ్యలపై సభ్యసమాజం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంటే.. కొన్ని చానళ్లు మాత్రం కనీస ప్రమాణాలు పాటించకుండా ఆ వ్యాఖ్యల్ని అలాగే ప్రసారం చేశాయి. ఇదేం నీతిమాలిన జర్నలిజం? ఇవేం పాత్రికేయ ప్రమాణాలు?

**హైకమాండ్ మందలింపు**

సినీ హీరోయిన్లు, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టుగా తెలిసింది. ఈ విషయం తెలియడంతోనే అధిష్టానం పెద్ద ఒకరు నేరుగా కొండా సురేఖకు, పీసీసీ కీలక నేతకు ఫోన్ చేసి తీవ్రస్థాయిలో మందలించినట్టుగా సమాచారం. ఇప్పటికే మూసీ, హైడ్రాతో పార్టీని నాశనం చేస్తున్నారని, ఇది సరిపోనట్టుగా ఇప్పుడు సినీ ఇండస్ట్రీని కూడా పార్టీకి దూరం చేస్తారా.. ప్రజల్లో పార్టీని పలుచన చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసినట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ఈ వివాదాలతో అసలు పార్టీని ఏం చేయదలుచుకున్నారో చెప్పాలని నిలదీసినట్టుగా తెలిసింది. ఒక మహిళా మంత్రి అయి ఉండి..సాటి మహిళలపై అంత అసభ్యకరంగా, సంస్కారరహితంగా మాట్లాడటమేమిటని ప్రశ్నించారని, వ్యక్తిత్వంలేని వాళ్లను కేబినెట్‌లోకి ఎలా తీసుకున్నారని మండిపడ్డారని సమాచారం.

# దేశంలోకి ప్రవేశం లేదు..

# ఐరాస చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం

**టెల్ అవీవ్:** ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తమ దేశంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ దేశంపై ఇరాన్ జరిపిన క్షిపణుల దాడిని నిర్ద్వంద్వంగా ఖండించడంలో గుటెరస్ విఫలమయ్యారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ బుధవారం పేర్కొన్నారు.

